ప్రజాశక్తి

గురువారం 18 ఏప్రిల్ 2024 8 పేజీలు





శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు

నేడు ఎన్నికల నోటిఫికేషన్..!

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

నేటి నుంచి ఎన్నికల వేడి మరింత పెరగనుంది. ఎప్పుడో ఎన్నికల షెడ్యూల్ ప్రకటించగా, నేడు ఉదయం ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేస్తారు. ఎంపి అభ్యర్థులకు జిల్లా కలెక్టరేట్‌లో, ఎనిమిది అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో రిటర్నింగ్ అధికారి నోటిఫికేషన్ విడుదల చేస్తారు. ప్రతి రోజూ ఉదయం 11 గంటలకు ఆయా కేంద్రాల్లో నామినేషన్లు స్వీకరిస్తారు. అభ్యర్థితోపాటు కేవలం ఐదుగురుని మాత్రమే అనుమతిస్తారు. మధ్యాహ్నం 3 గంటల వరకు మాత్రమే నామినేషన్లు స్వీకరిస్తారు. నేటి ఉదయం నుంచి 25 మధ్యాహ్నం 3 గంటల వరకు మాత్రమే ఈ ప్రక్రియ కొనసాగుతోంది. 21న ఆదివారం సెలవు ప్రకటించారు. 26న నామినేషన్లు పరిశీలిస్తారు. 29న నామినేషన్లు పరిశీలిస్తారు. అదే రోజు అభ్యర్థులకు గుర్తులు కేటాయిస్తారు. నోటిపికేషన్ నేపథ్యంలో జిల్లా వ్యాపితంగా పోలీసులు భారీ భద్రతా ఏర్పాట్లు చేశారు. అన్ని కేంద్రాల వద్ద పోలీసులను ఏర్పాట్లు చేశారు. నెల్లూరు నగరంతోపాటు, జిల్లాలోని అన్ని ప్రాంతాల్లో వాహనాలను తనిఖీ చేస్తున్నారు. నగదు, బంగారు, వెండి వంటివాటిని సీజ్ చేస్తున్నారు. సిపిఎం, కాంగ్రెస్, టిడిపి, వైసిపి, ఇండిపెండెంట్ అభ్యర్థులు నామినేషన్ దాఖలు చేయడానికి ఏర్పాట్లు చేసుకుం టున్నారు. 22న ఎక్కువ మంది అభ్యర్థులు తమ నామినేషన్‌ను దాఖలు చేయడానికి ఏర్పాట్లు చేసుకుంటున్నారు. భారీ ర్యాలీలు నిర్వహించి, తమ సత్తా చాటుకోవాలని చూస్తున్నారు. ఇప్పటికే అనుమతులకు దరఖాస్తులు చేశారు. ఎంపి అభ్యర్థులకు నామినేషన్ ఫీజు రూ.25 వేలు చెల్లించాలి, ఎస్‌సి, ఎస్‌టిలకు ఇందులో సగం ఫీజుగా చెల్లించాల్సి ఉంటుంది. అసెంబ్లీ అభ్యర్థులకు రూ.10 వేలు నామినేషన్ ఫీజు చెల్లించాలి.

- నామినేషన్ల ప్రక్రియ ప్రారంభం
- 25వ చివరి రోజు..
- మే13న పోలింగ్



సార్వత్రిక ఎన్నికల సమయం ప్రారంభమైయింది. నేడు ఎన్నికల నోటిఫిషన్ విడుదల చేయనున్నారు. అప్పటి నుంచి నామినేషన్లను ఆయా ఆర్‌ఒ కేంద్రాల్లో స్వీకరించడానికి అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. ప్రతి రోజూ ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 3గంటల వరకు మాత్రమే ఆయా కేంద్రాల్లో నామినేషన్లు ఆర్‌ఒలు తీసుకుంటారు. 25న నామినేషన్లు స్వీకరణకు చివరి తేదీ. 26న పరిశీలన, 29న నామినేషన్లు ఉప సంహరణకు అవకాశం కల్పించారు. అదే రోజు అభ్యర్థులు తుదిజాబితా ప్రకటిస్తారు. మే 13వ తేదీన పోలింగ్ జరగనుంది. జూన్ 4న ఎన్నికల కౌంటింగ్ ఫలితాలు వెల్లవడుతాయి. నోటిఫికేషన్ వెలువడుతోన్న సమయంలో జిల్లా వ్యాపితంగా అధికారులు ఆంక్షలు విధించారు. ఎన్నికలకు సర్వం సిద్ధం చేశామని జిల్లా ఎన్నికల అధికారి హరినారాయణన్ తెలిపారు.

ఇక్కడే నామినేషన్ దాఖలు చేయాలి..!

ఎంపి. ఎంఎల్ఎ అభ్యర్థులు నేటి నుంచి తమ నామినేషన్లు దాఖలు చేయాల్సి ఉంటుంది. నెల్లూరు పార్లమెంట్ అభ్యర్థులు కలెక్టర్ కార్యాలయంలో జిల్లా ఎన్నికల అధికారి హరినారాయణన్ స్వీకరిస్తారు. కందుకూరు అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో సబ్ కలెక్టర్

▶ 2లో

ప్రజల పక్షాన నిలిచేది 'సిపిఎం'

సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు డి.రమాదేవి

ప్రజాశక్తి-నెల్లూరు :దేశంలో మత విద్వేషాలు రెచ్చగొడుతున్న బిజెపికి వ్యతిరేకంగా పోరాటం చేస్తామని, సెక్యూలర్ విధానాల కోసం నిలబడతామని చెబుతున్న పార్టీలైన ఇండియా ఫోరం అభ్యర్థులకు ఓట్లు వేసి గెలిపించాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు డి.రమాదేవి, ఇండియా ఫోరం సిపిఎం నగర నియోజకవర్గ అభ్యర్థి మూలం రమేష్ పిలుపునిచ్చారు. బుధవారం మూలం రమేష్ 52వ డివిజన్ పరిధిలోని రంగనాయకుల పేట ప్రాంతంలో ఎన్నికల ప్రచారం చేపట్టారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు డి.రమాదేవి, ఇండియా



ఓటర్లను అభ్యర్థిస్తున్న సిపిఎం నగర నియోజకవర్గ అభ్యర్థి మూలం రమేష్

ఫోరమ్ సిపిఎం నగర అభ్యర్థి మూలం రమేష్ మాట్లాడుతూ దేశంలో, రాష్ట్రంలో చాలా ప్రమాదకరమైన పరిస్థితులు నెలకొన్న సమయంలో ఎన్నికలు జరుగుతున్నా యన్నారు. ముస్లిములు మనకు శత్రువులని, వారిని దేశం నుంచి

▶ 2లో

పారదర్శకంగా ఎన్నికల విధులు

- -ఐజి శ్రీసర్వ శ్రేష్ఠ త్రిపాఠి
- -భద్రతాపరమైన అంశాలపై సమీక్ష
- -యంత్రాంగానికి దిశానిర్దేశం



మాట్లాడుతున్న ఐజి

ప్రజాశక్తి-నెల్లూరు

ఎలక్షన్ కమిషన్ నిబంధనలను అనుసరించి ఎన్నికల విధి నిర్వహణలో పారదర్శకంగా వ్యవహరించాలని ఐజీ శ్రీ సర్వశ్రేష్ఠ త్రిపాఠీ జిల్లా పోలీసు యంత్రాంగాన్ని హెచ్చరించారు. బుధవారం సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఉమేష్ చంద్ర కాన్ఫరెన్స్ హాలులో జిల్లా పోలీసు అధికారులతో గుంటూరు రేంజ్ ఐజీ ఎన్నికలకు ముందస్తు ఏర్పాట్లు, భద్రత పరమైన అంశాలపై సమీక్ష నిర్వహించారు. ముందుగా జిల్లాలో పలు ప్రాంతాల్లో పనిచేస్తున్న పోలీసు అధికారులను పరిచయం చేసుకుని జిల్లా నైసర్గిక భౌగోళిక విస్తీర్ణం, సరిహద్దులు అసెంబ్లీ/పార్లమెంట్ నియోజకవర్గాలు, మండలాలు, పోలింగ్ లోకేషన్లు, పోలింగ్ స్టేషన్లు, చెక్ పోస్టుల వివరాలు, వల్నరబుల్ ప్రాంతాలు, భద్రత పరంగా తీసుకుంటున్న చర్యలు గురించి వివరణ తీసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఇతర డ్యూటీల విషయంలో, పోలింగ్ కేంద్రాల వద్ద పాటించాల్సిన ఎంసిసి రూల్స్ గురించి అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఎన్నికల సందర్భంగా జిల్లాలో ఎలక్షన్ క్యాంపెయిన్ కు వచ్చే ముఖ్యమైన వి.వి.ఐ.పి లకు పటిష్ఠ భద్రతా ఏర్పాట్లను చేయాలని, అందుకు తగిన ముందస్తు సమాచారాన్ని సేకరించుకోని తగిన బందోబస్తును ఏర్పాటు చేయాలన్నారు. నేటి నుంచి నామినేషన్ ప్రక్రియ ప్రారంభం కానున్న నేపథ్యంలో ఎంసిసి నిబంధనలు అనుసరించి తగిన బందోబస్తు ఏర్పాటు చేయాలని, నోడల్

▶ 2లో

అరాచక పాలనను గద్దె దింపాలి

▶ 7లో

పత్తిపంటకు ఎండు తెగులు

▶ 8లో



మాట్లాడుతున్న నాయకులు

గుడ్లూరు ఎస్ఐపై చర్యలు తీసుకోవాలి

ప్రజా సంఘాలు డిమాండ్

ప్రజాశక్తి-గుడ్లూరు :మార్కెట్ యార్డ్ ఉద్యోగి పోకూరి సురేష్ ఆత్మహత్యకు కారకులైన గుడ్లూరు ఎస్ఐ లక్ష్మణ్‌పై చర్యలు తీసుకోవాలని ప్రజా సంఘాల నేతలు డిమాండ్ చేశారు. బుధవారం ప్రజా సంఘాల నాయకులు జి వెంకటేశ్వర్లు ,ఎం జాలయ్య ,దామా కష్ణయ్య, ఎం వెంకటేశ్వర్లు, స్టాలిన్ ఇక్కడ మాట్లాడారు. ఎస్సై లక్ష్మణ్ దుందుడుకు చర్యల వల్లే సురేష్ మృతిచెం దారని వారు అభిప్రాయపడ్డారు . గతంలో రాపూర్‌లోనూ సదరు ఎస్ఐ చర్యల కారణంగా ఇద్దరు మృతిచెందారన్నారు. సురేష్ మృతిపై సమగ్ర విచారణ చేపట్టి ఎస్ఐ పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. బాధిత కుటుం బానికిరూ. 50 లక్షల నష్టపరిహారం చెల్లిం చాలని, వారి భార్యకు ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాల ని ప్రభుత్వ భూమి ఇవ్వడంతోపాటు ఇల్లు నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు.

తీరప్రాంత ప్రజల అభిమానం మరువలేనిది..

ఎన్నికల ప్రచారంలో వేమిరెడ్డి, ఇంటూరి

ప్రజాశక్తి-కందుకూరు

తీరప్రాంత గ్రామాల ప్రజలు తమ పట్ల చూపిస్తున్న అభిమానానికి ఎంతో సంతోషి స్తున్నానని, ఎంపిగా గెలిచిన తర్వాత ఆ గ్రామాల అభివద్ధికి శాయశక్తులా కృషి చేసి రుణం తీర్చుకుంటానని టిడిపి కూటమి నెల్లూరు పార్లమెంట్ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి అన్నారు. ఉలవపాడు మండలం పెదపట్టపుపాలెం, రెడ్డిపాలెం పల్లెపాలెం, చాకిచర్ల శ్రీశ్రీ నగర్‌లో ఎన్నికల ప్రచారంలో భాగంగా అభ్యరులిద్దరూ పలుచోట్ల మాట్లాడారు. తొలుత ఆయా గ్రామాల్లో జరిగిన శ్రీరామనవమి వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ కేవలం ప్రజలకు సేవ చేసేందుకే రాజకీయాల్లోకి అడుగు పెట్టానని చెప్పారు. ఎంపి హోదాలో ఉంటే నిధులు ఎక్కువగా అందుబాటులో ఉంటాయని, ఆ కారణంగా అభివృద్ధి కార్యక్రమాలు విస్తృతంగా చేసే అవకాశం లభిస్తుందని పేర్కొన్నారు. ఇంటూరి నాగేశ్వరరావు మాట్లాడుతూ తీరప్రాంత ప్రజలు టిడిపిని నిండు మనసుతో ఆశీర్వదిస్తున్నారని, ఇది మరిచిపోలేని దన్నారు. తొలుత నెల్లూరు నుంచి



మాట్లాడుతున్న వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, పక్కన ఇంటూరి నాగేశ్వరరావు

వైసిపి ఎన్నికల ప్రచారం

ప్రజాశక్తి-కందుకూరు : పట్టణంలోని 13వ సచివాలయం 25వ వార్డు కేసరి గుంట కాలనీ ప్రాంతంలో జరిగిన ఎన్నికల ప్రచార కార్యక్రమంలో పాల్గొన్న వైసిపి అభ్యర్థి బుర్రా మధుసూదన్ యాదవ్ సతీమణి బుర్రా లక్ష్మి ప్రచారం చేశారు. జగనన్న అందించిన సంక్షేమం ద్వారా లబ్ధి పొందిన ప్రతి ఒక్కరిని కలిసి పార్లమెంటుకు పోటీ చేస్తున్న జగనన్న సన్నిహితుడు విజయ్ సాయి రెడ్డిని, ఎంఎల్ఎ అభ్యర్థిగా ఉన్న బుర్రా మధుసూదన్ యాదవ్‌లను గెలిపించాలని కోరారు. ఆమె వెంట సచివాలయం కన్వీనర్లు షేక్ బాబ్ జాన్, వి శేఖర్ వైఎస్ఆర్సిపి పట్టణ అధ్యక్షులు షేక్ రఫీ, నాయకులు చింతలపూడి మోహన్ రావు, తిరుపతి రెడ్డి పాల రఘు సునీలు మల్లికార్జున గణేష్ గంగిరెడ్డి జాజుల కోటేశ్వరరావు రేణమాల అయ్యన్న తానికొండ శ్రీను రావినూతల రాజు చీమకుర్తి కష్ణారెడ్డి షేక్ అల్లాబక్షు నగళ్ళ నారయ్య, షేక్ మస్తాన్వలి, షేక్ హమీదు, ఉచ్చులూరి రవీంద్ర నిడమనూరి రమేష్, షేక్ కరీ మునిసా, బాలకష్ణారెడ్డి, పసుపులేటి వెంకటేశు, షేక్ బికారి మహిళా నాయకురాలు తలారి ప్రశ్నకుమారి, డి. ఆదిలక్ష్మి ఉన్నారు.



ప్రచారం చేస్తున్న ఎంఎల్ఎ బుర్రా మధుసూదన్ యాదవ్ సతీమణి బుర్రా లక్ష్మీ

ప్రజలపక్షాన

నిలిచేది 'సిపిఎం'

(మొదటి పేజీ తరువాయి)

వెళ్లిపోయిన రోజు దేశం సౌభాగ్యంతో ఉంటుందని మత విద్వేషాలను రెచ్చగొట్టి హత్యలు చేసేందుకు కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి కుటిల ప్రయత్నం చేస్తుందన్నారు. శ్రీరాముని పేరుతో ముస్లిములపై దాడి చేయడం అనేది, శ్రీరామ భక్తులను అవమానపరచడమే అన్నారు. ఇటువంటి దుర్మార్గ చర్యలకు పాల్పడుతున్న బిజెపితో రాష్ట్రంలోని టిడిపి జత కట్టిందన్నారు. బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలిగా ఉన్న పురందేశ్వరి ముస్లిములకు అమలు చేస్తున్న 4 శాతం రిజర్వేషన్ విధానాన్ని తాము అధికారంలోకి వచ్చిన వెంటనే రద్దు చేస్తామని ప్రకటించడం దారుణమన్నారు.కొన్ని రాష్ట్రాల్లో ముస్లిముల అమలు చేస్తున్న 4 శాతం రిజర్వేషన్ విధానం రద్దు చేశారన్నారు. కేంద్రంలో అధికారంలోని బిజెపి ప్రభుత్వం ఒక పథకం ప్రకారం మైనార్టీ వర్గాలపై తప్పుడు ప్రచారం చేస్తుందన్నారు. వాస్తవానికి ముస్లిములు అత్యంత పేదరికంలో ఉన్నారని, చదువులేని వారి సంఖ్య ఎక్కువగా ఉందని, అసంఘటిత రంగాల్లో ముస్లిములు ఎక్కువ సంఖ్యలో పనిచేస్తున్నారని, వీరందరి భద్రత కోసం ప్రభుత్వం అవసరమైన చర్యలు తీసుకోవడం లేదన్నారు. నగరంలోని రంగనాయకులపేట ప్రాంతంలో ముస్లిం కుటుంబాలు ఎక్కువగా ఉన్నాయని, ఈ ప్రాంతానికి కనీసం మంచినీటి సరఫరా కూడా చేయలేని దుస్థితిలో ఈ ప్రభుత్వం ఉందన్నారు. డ్రెయినేజీ సమస్య అధికంగా ఉందని, ఈ ప్రాంతంలో కార్మికులు, కర్షకులు ఎక్కువ సంఖ్యలో జీవనం సాగిస్తున్నారని, వీరందరిపై ప్రభుత్వం ఆర్థిక భారాలు అధికంగా మోపుతుందన్నారు. అటువంటి సమయంలో ఈ ప్రాంతం నుంచి కార్మికుల, కర్షకుల పక్షాన చట్ట సభల్లో మాట్లాడేందుకు సిపిఎం అభ్యర్థిగా మూలం రమేష్ పోటీ చేస్తున్నారని, ఆయన ఎన్నికల గుర్తు సుత్తికొడవలి నక్షత్రంపై ఓట్లు వేసి గెలిపించాలని పిలుపునిచ్చారు.విద్యుత్తు సంస్కరణ పేరుతో విద్యుత్తు బిల్లులు అనూహ్యంగా ఈ ప్రభుత్వం పెంచిందన్నారు. ఇండియా ఫోరమ్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కె.రాజు పార్లమెంట్ స్థానానికి పోటీ చేస్తున్నారన్నారు. పార్లమెంట్ స్థానానికి పోటీ చేస్తున్న కె.రాజు ఎన్నికల గుర్తు హస్తం, అసెంబ్లీకి సిపిఎం అభ్యర్థిగా పోటీ చేస్తున్న తన ఎన్నికల గుర్తు సుత్తికొడవలి నక్షత్రం గుర్తులకు ఓట్లు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. సిపిఎం నాయకులు కత్తి శ్రీనివాసులు, టి.శివకుమారి, మూలి వెంగయ్య, ఎం.పుల్లయ్య, ఆలూరు తిరుపాలు, ఆవాజ్ కమిటీ నాయకులు షేక్ రషీద్, చాంద బాషా, సిపిఎం శాఖ కార్యదర్శి అమాన్, బి.పి నరసింహా, ఎం.వి.రమణ, స్థానిక సిపిఎం శాఖ, డివైఎఫ్ఐ శాఖ సభ్యులు, ప్రజానాట్యమండలి కళాకారులు పాల్గొన్నారు.

పారదర్శకంగా

ఎన్నికల విధులు

(మొదటి పేజీ తరువాయి)

అధికారి అప్రమత్తంగా పర్యవేక్షించాలని ఆదేశాలు జారీ చేశారు. సమస్యాత్మక గ్రామాలు,ప్రాంతాలలో ఇతర శాఖలు, గ్రామ పెద్దల సమన్వయంతో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసేలా ప్రోత్సహించాలని సూచించారు. ఎన్నికల్లో శాంతికి విఘాతం కలిగించే ట్రబుల్ మాంగర్స్, గత ఎన్నికల ఎలక్టోరల్ ఆఫెండర్లు, శారీరిక/భౌతిక దాడి చేసిన వారిని, నేర చరిత కల్గిన వారిని బైండోవర్ చేయాలన్నారు. ప్రతి ఒక్కరూ తమ విధులను బాధ్యతాయుతంగా నిర్వర్తించి ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. జిల్లాలో ఇప్పటివరకు డిపాజిట్ చేసుకున్న ఆయుధాల గురించి, ఎగ్జిక్యూట్ చేసిన వారెంట్ ల గురించి, బైండోవర్ ల గురించి, నేర చరిత్ర కలిగిన వారి వివరాలు, సమస్యాత్మక ప్రాంతాలలో కేంద్ర బలగాలతో జరిపిన ఫ్లాగ్ మార్చ్ గురించి క్షుణ్ణంగా ఆరా తీశారు. అడిష నల్ యస్.పి. (అడ్మిన్) సిహెచ్. సౌజన్య, అడిషనల్ యస్.పి.(క్రైమ్స్) ఏవిఆర్‌పిబి. ప్రసాద్, అడిషనల్ యస్.పి.(ఏఆర్) శ్రీనివాసరావు, సబ్ డివిజన్, ఇతర పోలీసు అధికారులు పాల్గొన్నారు.

అభివృద్ధి చేస్తాం.. ఆదరించండి : ఇంటూరి



మాట్లాడుతున్న ఇంటూరి నాగేశ్వరరావు

ప్రజాశక్తి-కందుకూరు

కందుకూరు పట్టణం త్యాగరాజ స్వామిగుడి ప్రాంగణంలో బుధవారం నాయీబ్రాహ్మణులతో ఆత్మీయ సమా వేశానికి హాజరైన కందుకూరు నియోజకవర్గ టిడిపి కూటమి అభ్యర్థి వారి మద్దతు కోరారు. ఈ సందర్భంగా మంగళ వాయిద్యాలతో ఘనస్వాగతం పలికిన నాయీబ్రాహ్మణ సోదరులు వారి సమస్యలను రాబోయే ఉమ్మడి ప్రభుత్వంలో పరిష్కరించేలా కృషి చేయాలని కోరారు. ఎంపి అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డికి, ఎంఎల్ఎ అభ్యర్థినైన తనకు మద్దతు ఇవ్వాలని కోరారు.అనంతరం కళాకారులతో నాదస్వర కచేరి నిర్వహించారు. పట్టణ పార్టీ అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, మాజీ అధ్యక్షులు పిడికిటి వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి ముచ్చు శ్రీను, మాజీ కౌన్సిలర్ మహర్షి శ్రీను, సీనియర్ నాయకులు చుండి అక్కయ్య, రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు వినుకొండ సుబ్రహ్మణ్యం, నాయి బ్రాహ్మణ సాధికారిక సమితి అధ్యక్షులు వైద్యం శాంతారాం, సమితి సభ్యులు నాదెళ్ల మధు, రాష్ట్ర బీసీ సెల్ అధికార ప్రతినిధి ఉప్పుటూరి బాలగురుస్వామి నెల్లూరు పార్లమెంటు కార్యదర్శి ఈదర శ్రీనివాసులు, బీసీ సెల్ కార్యనిర్వాహక కార్యదర్శి పెల్లూరు చిన్న వెంకటేశ్వర్లు, నాయి బ్రాహ్మణ జిల్లా ప్రధాన కార్యదర్శి ద్రోణాదుల వెంకటేశ్వర్లు, ఆర్ఎంపీల సంఘం పట్టణ అధ్యక్షులు స్వర్ణ తిరుమలరావు ఉన్నారు.

ఇంటింటి ప్రచారంలో సౌజన్య..

కందుకూరు పట్టణాన్ని గొప్పగా అభివద్ధి చేయాలన్న సంకల్పం నియోజకవర్గ టిడిపి కూటమి అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావులో ఉందని ఆయన సతీమణి ఇంటూరి సౌజన్య తెలిపారు. కందుకూరు పట్టణంలోవిస్తృత ప్రచారం చేస్తున్నారు. మే 13న జరిగే పోలింగ్‌లో కందుకూరు నియోజవకర్గ అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావును, నెల్లూరు పార్లమెంట్ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిలను గెలిపించాలని కోరారు.



వైపిపిలో పలువురు చేరిక

ప్రజాశక్తి-కందుకూరు

ఉలవపాడు మండలం సుబ్బరాయుడు సత్రం గ్రామ ఎస్‌సి కాలనీ వాసులు టిడిపిని వీడి ఎంఎల్ఎ అభ్యర్థి బుర్రా మధుసూదన్ యాదవ్ సమక్షంలో వైసిపిలో చేరారు. వీరిలో చింతగుంట నరసింహ, చింతకుంట నారాయణమ్మ, చింతగుంట వరలక్ష్మి, ఎండ్లూరి శాంతి కుమారి, చింతగుంట గోవిందు, సందిపోగు నాగేష్, ఓరుకుంట్ల శ్రీను, చింతగుంట శీను, ఎండ్లూరి గణేషు తదితరులు ఉన్నారు. బుర్రా మధుసూదన్ యాదవ్ మాట్లాడుతూ జగనన్న మాట మీద మీకు సేవ చేయటానికి సేవకుడుగా వచ్చానన్నారు. మండల పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.



ఎంఎల్ఎ బుర్రా మధుసూదన్ యాదవ్ సమక్షంలో వైసిపిలో చేరుతున్న దృశ్యం

కందుకూరు నియోజకవర్గ వైసిపి కార్యాలయంలో ఎంఎల్ఎ అభ్యర్థి బుర్రా మధుసూదన్ యాదవ్ సమక్షంలో తెలుగుదేశం, జనసేనలను వీడి వైసిపిలో పలువురు చేరారు. కందుకూరు మండలం అనంతసాగరం(కొల్లగుంట) తెలుగుదేశం పార్టీ నాయకులు ఆ పార్టీని వీడి వైసిపిలో కందుకూరు నియోజకవర్గ అభ్యర్థి బుర్రా మధుసూదన్ యాదవ్ సమక్షంలో చేరారు. తెలుగుదేశం వీడిన వారిలో బి. నాగేశ్వరరావు, బి. రాము, వి. లక్ష్మణ్, జి.ఏలియా, జి.కొండయ్య, జి.రత్తయ్య, కే.మాధవ, బి. నరసింహారావు, బి.చెన్నయ్య, కే. సింగయ్య తదితరులు ఉన్నారు. లింగసముద్రం మండలం ముత్యాలపాడు పంచాయతీ జనసేన నాయకుడు ఆ పార్టీకి రాజీనామా చేసి చేరారు. వైసిపి లింగ సముద్రం మండల పార్టీ అధ్యక్షులు పి తిరుపతిరెడ్డి ఉన్నారు.

నేడు ఎన్నికల నోటిఫికేషన్ విడుదల

(మొదటి పేజీ తరువాయి)

కార్యాలయంలో రిటర్నింగ్ అదికారి జి. విద్యాధరి స్వీకరిస్తారు. కావలి అసెంబ్లీ స్థానానికి ఆర్‌డిఒ కార్యాలయంలో అధికారి వికె శ్రీనానాయక్ , ఆత్మకూరులో మున్సిపల్ కమిషనర్ కార్యాలయంలో అధికారి కె. మధులత స్వీకరిస్తారు. కోవూరు అసెంబ్లీ స్థానానికి తహశీల్దారు కార్యాలయంలో జెసి సేథు మాధవన్, నెల్లూరు నగర నియోజకవర్గానికి మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో ఆర్ఒ, వికాస్ మర్మత్, నెల్లూరు రూరల్ నియోజకవర్గానికి ఆర్‌డిఒ కార్యాలయంలో అధికారి ఎ. మలోల, సర్వేపల్లి నియోజకవర్గంలో ఆర్ఒబి. చిన్నఓబులేసు, వెంకటా చలం ఎంపిడిఒ కార్యాలయంలోనూ, ఉదయగిరికి ఎం. రాజారమేష్, ప్రేమ్‌కుమార్, తహశీల్దారు కార్యాలయంలో నామినేషన్లు స్వీకరించ డానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు.

'బుర్రా' ఎన్నికల ప్రచారం

ప్రజాశక్తి - వలేటివారిపాలెం : మండలంలోని కూనిపాలెంలో బుధవారం కందుకూరు నియోజకవర్గ వైసిపి అభ్యర్థి మధుసూదన్ యాదవ్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. దివి వీరయ్య దామా వెంకటేశ్వర్లు ముందుగా బుర్రా మధుసూదన్ యాదవ్‌ను సత్కరించి ఘన స్వాగతం పలికారు. మాజీ జెడ్పిటిసి, మాజీ మాలకొండ చైర్మన్ కూచిపూడి విజయ్ కుమార్ మాట్లాడారు. జగనన్న అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి వివరించారు. రాష్ట్రంలో బడుగు, బలహీన వర్గాలను గుర్తించి వారి అత్మ గౌరవం పెంపొందించే విధంగా జగనన్న పరిపాలనలో భాగస్వా మ్యం చేస్తూ సముచిత స్థానం కల్పించారని తెలిపారు. మండల పార్టీ అధ్యక్షుడు పరిటాల వీర స్వామి, కేసిఎస్ కన్వీనర్ ఆనుమోల వెంకటేశ్వర్లు, ఎంపీటీసీ లు చింతలపూడి రబీంద్ర, సౌడబోయిన యానాది సర్పంచు ఇరుపని సతీష్, డేగా వెంకటేశ్వర్లు, చెన్నెబోయిన ఓబులు కొండయ్య, వెంకటేశ్వర్లు, వైసీపీనాయకులు నలమోతు చంద్రమోళీ, కొల్లూరి లక్ష్మీ నరసింహం,కట్టా హనుమంతరావు,కుండ క్రాంతి ఉన్నారు.



ఇంటూరి సమక్షంలో టిడిపిలో చేరుతున్న దృశ్యం

టిడిపిలో పలువురు చేరిక

ప్రజాశక్తి-కందుకూరు

లింగసముద్రం మండలం పెంట్రాల పంచాయతీలోని చీమలపెంట గ్రామానికి చెందిన పలు కుటుంబాల వారు బుధవారం కందుకూరు నియోజకవర్గం టిడిపి కూటమి అభ్యర్థి ఇంటూరి నాగేశ్వర రావు సమక్షంలో టిడిపిలో చేరారు. ఎస్సీ కాలనీకి చెందిన బందెల శ్రీను, వందనం, అజయ్, గోచిపాతల సింగయ్య, సిద్ధారపు పుల్లయ్య, కోటేశ్వరరావు, రూబేను, లక్ష్మయ్య, లాబాను, బంకా దీనమ్మ తదితరులు పార్టీలో చేరారు. గ్రామ పార్టీ అధ్యక్షుడు బొల్లినేని రమణయ్య, పార్టీ నాయకులు ముత్తినేని వెంకట సుధాకర్, గంగినేని మధు, కరణం హాజ రత్తయ్య, చెన్నారెడ్డి దత్తాత్రేయ ఉన్నారు.



విరాళం అందజేత

ప్రజాశక్తి-కందుకూరు :పట్టణంలోని అయ్యప్ప స్వామి ఆలయం వెనుక భాగంలో నూతనంగా నిర్మిస్తున్న అయ్యప్ప స్వామి అన్న ప్రసాద వితరణ భవనానికి కందు కూరు పామూరు రోడ్డులోని రాధాకృష్ణ జ్యువెలర్స్ యజమానుల్లో ఒకరైన గుర్రం శ్రీనివాసులు భార్య వెంకటరమణమ్మ అన్న ప్రసాద వితరణ భవనానికి రూ 30,000 లు విరాళం అయ్యప్ప స్వామి సేవ సమితి సభ్యులకు అందజేశారు. గురు స్వామి కె ఎస్ వెంకటేశ్వర్లు, ఇస్కాల వెంకట నరసింహం, నల్లబోతుల మురళి,మాదాల వెంకటేశ్వర్లు,కాటా చెంచురామయ్య, దాసరి శ్రీనివాసులు, ఉన్నం వీరాస్వామి ఉన్నారు.

నవమి వేడుకలు

ప్రజాశక్తి - వలేటివారిపాలెం

మండలంలోని వైసిపి కార్యాలయంలో శ్రీరామనవమి వేడుకలు జరిగాయి. ఆ పార్టీ సీనియర్ నాయకులు పొట్టేళ్ల కిష్టయ్య మాట్లాడారు. పరిటాల సింగయ్య కూచిపూడి బ్రహ్మయ్య యాల కిషోర్ రెడ్డి పాల్గొన్నారు.



వైసిపిలో గ్రూపులు

అంకబూలాపరంలో అధికార పార్టీలో రెండు గ్రూపులుగా విడిపోయారు. బుధవారం కందుకూరు వైసిపి అభ్యర్థి బుర్ర మధుసూదన్ యాదవ్ గ్రామంలోకి వచ్చిన సందర్భంగా అధికార పార్టీలో విభేదాలు బయటపడ్డాయి. సర్పంచ్ ఒక వర్గం మర్రి అంజియా బొమ్మ రెడ్డి మాల్యాద్రి మరొక వర్గంగా విడిపోయారు.

ప్రయివేటు విద్యాసంస్థలను ఆదుకుంటాం

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే తప్పకుండా ప్రయివేటు విద్యా సంస్థలను ఆదుకుంటామని నెల్లూరు పార్లమెంట్ ఎన్‌డీఏ ఎంపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి అన్నారు. నెల్లూరు నగరంలోని పిఎస్‌ఆర్ కల్యాణ మంటపంలో నిర్వహించిన నెల్లూరు సిటీ, రూరల్, ఆత్మకూరు, కోవూరు నియోజకవర్గాల ప్రయివేట్ విద్యాసంస్థల యాజమాన్యాలు, ప్రయివేటు టీచర్ల ఆత్మీయ సమావేశంలో సిటీ ఎమ్మెల్యే అభ్యర్థి పొంగూరు నారాయణతో కలిసి ఆయన ముఖ్య అతిథిగా హాజ రయ్యారు. ముందుగా సమావేశానికి విచ్చేసిన ప్రభాకర్‌రెడ్డి, పొంగూరు నారాయణ, కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డిలకు ప్రయివేట్ విద్యా సంస్థల యాజమాన్యాలు, ప్రయివేటు టీచర్లు ఘన స్వాగతం పలికారు. శాలు వాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందించారు. నెల్లూరులోని మోడరన్ స్కూల్స్ కరెస్పాండెంట్ వాకాటి విజయ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో దాదాపు 2 వేలమంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ... వేలమంది విద్యార్థులను ఉన్నత స్థాయిలో నిలబెట్టిన ప్రతి ఒక్కరికీ ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. పీజీ చదివే విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌ను నిలిపివేసి వారి ఉన్నత చదువుల ఆశలపై నీళ్లు చల్లిందన్నారు. చంద్రబాబు సిఎం అయితే పీజీ విద్యార్థులకు ఫీజు రీయింబర్ స్మెంట్‌ను తిరిగి తీసుకొస్తారని వ్యాఖ్యానించారు. టీడీపీ హయాంలో 10 సంవత్సరాలు ఉన్న రెన్యువర్‌ను ఈ ప్రభుత్వం 3 ఏళ్లకు తగ్గించిందని, మళ్లీ ఎన్నికలు వచ్చేసరికి దాన్ని 8 ఏళ్లకు పెంచిందన్నారు. ప్రభుత్వ ఉపాధ్యాయులతో సమానంగా అన్ని వసతులు కల్పించేలా ప్రయత్నిస్తామని చెప్పారు. ఏ సమస్య వచ్చినా తాము అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ప్రయివేట్ విద్యాసంస్థల సమస్యలను పరిష్కరిం చేందుకు మా వంతు ప్రయత్నం చేస్తామన్నారు


మాట్లాడుతున్న వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి

వైసిపి ఇంటింటి ప్రచారం

ప్రజాశక్తి-నెల్లూరు :ప్రతినిధిమళ్లీ వైసిపి అధికారంలో వస్తుందని, ప్రజలకు మరింత మెరుగ్గా సంక్షేమం, అభివృద్ధి అందుతాయని నెల్లూరు వైసిపి లోక్ సభ అభ్యర్థి విజయసాయి రెడ్డి కుమార్తె నేహారెడ్డి తెలిపారు. ఈ మేరకు బుధవారం కోవూరు నియోజక వర్గం, కొడవలూరు మండలం, గండవరం గ్రామంలో ఆమె తన తల్లి సునంద రెడ్డి, స్థానిక పార్టీనేతలు మాజీ సర్పంచ్ అడపాల మోహన్ కృష్ణ, ఎంపిటిసి పెనాక శ్రీనివాసులురెడ్డి, రామిరెడ్డి రాజేష్ రెడ్డి, పార్టీ నేతలతో కలిసి ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రతి ఇంటిని పలకరిస్తూ వారికి సంక్షేమ పథకాలు అందుతున్న తీరును అడిగి తెలుసుకున్నారు.. కార్యక్రమంలో జిల్లా పార్టీ మహిళా విభాగం అద్యక్షురాలు మొయిల్ల గౌరి, పార్టీ నేతలు కర్తం జ్యోతి, వెంకటాచలం హిమబిందు, బెందాళం పద్మావతి తదితరులు పాల్గొన్నారు.




ఆదాలను దీవిస్తున్న దృశ్యం

క్రైస్తవ సోదరులకు ధన్యవాదాలు

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

తనను ఆశీర్వదించేందుకు వేలాదిగా తరలొచ్చిన క్రైస్తవ సోదరులకు వైసిపి రూరల్ ఎంఎల్ఎ ఆదాల ప్రభాకర్‌రెడ్డి ధన్యవాదాలు తెలిపారు. సీపీఆర్ కళ్యాణమండపంలో నెల్లూరు రూరల్ క్రైస్తవ సంఘకాపరుల ఆత్మీయ సదస్సు జరిగింది. ఈసందర్భంగా ఆదాల ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ తన 25 సంవత్సరాల రాజకీయ జీవితంలో అన్ని వేళల అభివృద్ధిని మాత్రమే ఆకాంక్షించి ప్రజలతో మమేకమై పనిచేయడం జరిగిందని తెలిపారు. ఎప్పుడు కూడా అవినీతి కార్యక్రమాలకు చాలా దూరంగా ఉన్నానన్నారు. ప్రజల సంక్షేమం, వారి శాంతియుత జీవితాన్ని మాత్రమే కోరుకున్నానని తెలిపారు. వివాదాలు, దౌర్జన్యాలు, రౌడీయిజం, అక్రమాలు, కబ్జాలు, గొడవలు సృష్టించడం వంటి అసాంఘిక అశాంతి కార్యక్రమాలను తాను ప్రోత్సహించలేదని ఆత్మీయ సమావేశానికి హాజరైన క్రైస్తవ సోదరులను ఉద్దేశించి వ్యాఖ్యానించారు. రానున్న ఎన్నికల్లో ఐదేళ్ల కాలంలో రాష్ట్రంలో జరిగిన సంక్షేమాభివృద్ధి, నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో తాను ఇన్‌ఛార్జి బాధ్యతలు తీసుకున్న సంవత్సర కాలంలో జరిగిన అభివృద్ధిని పరిశీలించి విజ్ఞతతో మంచి నిర్ణయాన్ని తీసుకోవాలని కోరారు.కార్యక్రమానికి నెల్లూరు రూరల్ నియోజకవర్గంలోని క్రైస్తవ సంఘ కాపరులు వేలాదిగా పాల్గొన్నారు. ముందుగా క్రైస్తవ మత పెద్దలు ప్రార్థన కార్యక్రమంతో ప్రారంభ ఉపన్యాసాన్ని ప్రారంభించారు.


భోజనం వడ్డిస్తున్న దాత కోడూరు రవీందర్‌రెడ్డి


కళ్యాణానికి హాజరైన భక్తులు

ఘనంగా సీతారాముల కళ్యాణ మహోత్సవం

ప్రజాశక్తి-బుచ్చిరెడ్డిపాళెం

మండలంలోని దామర మడుగు పల్లిపాలెం గ్రామంలో పెన్నా సిమ్మర్స్ సీతారాముల కళ్యాణం ఘనంగా నిర్వహించారు. పెద్ద సంఖ్యలో భక్తులు కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్నారు. అనంతరం కోడూరు రవింద్రారెడ్డి ఆధ్వర్యంలో భక్తులకు వడపప్పు, పానకం, అన్న ప్రసాదం అందజేశారు.కార్యక్రమంలో ఉక్కా శ్రీనివాసులు, యుగంధర్‌రెడ్డి, విజయ్‌కుమార్, శ్రీనివాసమూర్తి, గోపాల్‌రెడ్డి, ఇ.శ్రీనివాసులు, భక్తులు పాల్గొన్నారు.



వలంటీర్లు రాజీనామాలు

ప్రజాశక్తి-విడవలూరు

పేద ప్రజలకు మద్దతుగా వైఎస్ జగన్ మోహన్ రెడ్డి మరలా ముఖ్యమంత్రిగా గెలిపించుకోవాలనే ఆశయంతో కోవూరు నియోజక వర్గం, బుచ్చిరెడ్డిపాలెం నగర పంచాయతీకి సంబంధించిన దాదాపు 200 మంది వలంటీర్లు తమ ఉద్యోగాలకు రాజీనామా చేశారు. కోవూరు శాసనసభ్యులు నల్లపరెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి విజయానికి మద్దతుగా వైసిపి కండువాలు కప్పుకొని పార్టీలో చేరారు.కార్యక్రమంలో బుచ్చినగర పంచాయతీ చైర్ పర్సన్ మోర్ల సుప్రజ, బుచ్చి నగర అధ్యక్షులు టంగుటూరు మల్లికార్జున్ రెడ్డి, సచివాలయాల కన్వీనర్ మూర్ల మురళి, కౌన్సిలర్లు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

'పసుపులేటి' ప్రచారం



ప్రజాశక్తి-కావలి

కావలి పట్టణంలో స్వతంత్ర అభ్యర్థి పసుపులేటి సుధాకర్ సతీమణి పసుపులేటి సుగుణమ్మ విస్తృతంగా పర్యటిస్తున్నారు. బుధవారం ఎన్నికల ప్రచారాన్ని ముమ్మరం చేశారు. కాగా నిన్న ప్రచారం చేసిన 5వ వార్డు, ఇవాళ ప్రచారం చేసిన 6వ వార్డులో కరెంట్ తీసేశారు. సాయంత్రం సమయంలో తాము ఎన్నికల ప్రచారం చేస్తుండగా ఇలా విద్యుత్ తొలగించడమేటని సుగుణమ్మ ప్రశ్నించారు. యాధృచ్ఛికంగా జరిగిందా.. లేక కావాలనే కరెంట్ తీసేస్తున్నారా.. అన్నారు. కరెంట్ రిపేర్ వచ్చినా కనీసం ఓ గంటలో అన్నా తిరిగి పునరుద్దరించాల్సిన అధికారులు తమ ప్రచారం అయ్యేంత వరకు ఎందుకు కరెంట్ ఇవ్వడం లేదన్నారు. తాము గెలుస్తున్నామనే భయంతో కావాలనే ఇలాంటి పనులు చేస్తున్నారని, ప్రజల మద్దతు తమకే ఉందన్నారు సుగుణమ్మ. కాగాఆరో వార్డు పాతూరులో స్థానికులు సుగుణమ్మకు ఘన స్వాగతం పలికారు. 2019లో ఇక్కడ సొంత నిధులతో కాలువలు నిర్మించిన విషయాన్ని స్థానికులు సుగుణమ్మ దృష్టికి తీసుకువచ్చారు. ప్రభుత్వం పట్టించుకోకపోయినా అప్పట్లో సుధాకర్ తమకు లక్షల రూపాయల ఖర్చుతో కాలువలు నిర్మించారని, ఖచ్చితంగా తాము పసుపులేటి వెంటే నడిచి గెలిపిస్తామని హామీనిచ్చారు.

గెలిచిన వెంటనే మెనిఫెస్టో అమలు చేస్తాం..

150 కోట్ల రూపాయల సొంత నిధులతో తాము రూపొందించిన మేనిఫెస్టోను గెలిచిన వెంటనే అమలు చేస్తామన్నారు. ఓడిపోతున్నారనే భయంతో వైసిపి, టిడిపి నేతలు తమపై దుష్ప్రచారాలు చేస్తున్నారని మండిపడ్డారు సుగుణమ్మ. ఈ పదేళ్ల కాలంలో కావలిలో ఎక్కడ అభివృద్ధి జరిగిందో చెప్పాలన్నారు. వార్డుల్లో పర్యటిస్తుంటే తాగునీటి సమస్య, మురుగు రోడ్లపై ప్రవహించడం, దోమల బెడద, రోడ్లు లేకపోవడం వంటి సమస్యలు ప్రజలు చెబుతున్నారన్నారు. కావలిని కనకపట్నంగా మార్చుకునే రోజు దగ్గర్లో ఉందని, ఖచ్చితంగా తాము గెలిచి కావలిని అభివృద్ధి చేసుకుతీరుతామని సుగుణమ్మ ధీమా వ్యక్తం చేశారు.

అన్నారెడ్డిపాలెంలో ప్రచారం

ప్రజాశక్తి-సంగం



ప్రచారం నిర్వహిస్తున్న రంగమయూర్‌రెడ్డి

మండలం లోని అన్నారెడ్డి పాలెం గ్రామంలో టిడిపి నాయకులు ఆనం రంగమయూర్ రెడ్డి, ఆత్మకూరు నియోజక వర్గ జనసేన పార్టీ ఇన్‌ఛార్జి నలిశెట్టి శ్రీధర్ స్థానిక టిడిపి నాయకులతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి తిరిగి ప్రజలకు కరపత్రాలు పంపిణీ చేస్తూ టిడిపి ఎంఎల్ఎ అభ్యర్థి ఆనం రామనారాయణరెడ్డి, ఎంపి అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిలను గెలిపించాలని కోరారు. సూపర్ సిక్స్ పథకాలపై వారికి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రచారంలో ప్రజల నుండి అనూహ్య స్పందన లభిస్తుందన్నారు. టిడిపి అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపిస్తామని ప్రజలు స్వయంగా చెప్తున్నారని పేర్కొన్నారు. రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలు అహంకారానికి ఓటు వేస్తారా.. అభివృద్ధికి ఓటు వేస్తారా అని అడిగితే అభివృద్ధికి ఓటు వేస్తామని చెప్పున్నారన్నారు. అభివృద్ధికి ఓటు వేసేందుకు ప్రజలు సిద్ధమయ్యారని స్పష్టం చేశారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు మెట్టు విజయకృష్ణారెడ్డి, కర్నాటి రవీంద్రారెడ్డి, బాణా శ్రీనివాసులు రెడ్డి, వేణుబాల, మాఘం గిరిబాబు, జనసేన నాయకులు ఆనంద్‌రావు, భానుకిరణ్, తదితరులున్నారు.

టిడిపి ఎన్నికల ప్రచారం

ప్రజాశక్తి-అనంతసాగరం

మండలంలోని ఏకర్లపాడు, గుడిగుంట, గౌరవరం, కొత్తపల్లి గ్రామాలలో టిడిపి మండల అధ్యక్షురాలు మునగపాటి సునీత బుధవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మే 13 తేదీ జరగబోయే ఎన్నికల్లో ఆత్మకూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి ఆనం రామనారాయణ రెడ్డి, నెల్లూరు పార్లమెంట్ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిలకు మద్దతుగా నిలిచి గెలిపించాలని ప్రజలను కోరారు. బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కరపత్రాలను ప్రజలకు అందజేశారు. కార్యక్రమంలో టిడిపి మండల పార్టీ మాజీ మండల అధ్యక్షులు మునగపాటి సుబ్బరాజు, జిల్లా తెలుగు యువత అధికార ప్రతినిధి గూడూరు శ్రీకాంత్ రెడ్డి, మండల తెలుగు యువత అధ్యక్షులు చల్లా నర్సారెడ్డి, తెలుగుదేశం నాయకులు శాఖమూరి సుబ్బారావు, రాజయ్య, చల్లా చంద్రశేఖర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

నామినేషన్ల స్వీకరణకు సర్వంసిద్ధం

ప్రజాశక్తి-ఉదయగిరి



మాట్లాడుతున్న రిటర్నింగ్ అధికారి

సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల నామినేషన్ల స్వీకరణకు ఏర్పాట్లు సర్వంసిద్ధం చేశామని ఎన్నికల రిటర్నింగ్ అధికారి రాజా రమేష్ ప్రేమ్ కుమార్ పేర్కొన్నారు. బుధవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ నేడు 18వ తేదీన ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేసిందన్నారు. ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు నామినేషన్ స్వీకరణ చేపడతామన్నారు. అసెంబ్లీ స్థానానికి పోటీ చేసే అభ్యర్థులు జనరల్ అయితే పదివేలు ఎస్‌సి ఎస్‌టి అభ్యర్థులు అయితే రూ.5వేలు డిపాజిట్ చేయాల్సి ఉంటుందని, నామినేషన్ పత్రాలతో పాటు వారం 26 అఫిడవిట్ దాఖల్ చేయడం అవసరమన్నారు. నామినేషన్లకు వచ్చే అభ్యర్థితో సహా నలుగురికి కార్యాలయం లోకి అనుమతి ఉంటుందన్నారు. నామినేషన్ దాఖలు చేసే సమయంలో 100 మీటర్ల పరిధిలో 144 సెక్షన్ అమల్లో ఉంటుందని 18 నుంచి 25 వరకు నామినేషన్ స్వీకరణ జరుగుతుందన్నారు. 26న పరిశీలన 29 నామినేషన్ ఉపసంహరణకు అవకాశం ఉందన్నారు. కార్యక్రమంలో సహాయ రిటర్నింగ్ అధికారి నెహ్రూ బాబు పాల్గొన్నారు.

నేడు ఎంఎల్ఎ రామిరెడ్డి నామినేషన్

ప్రజాశక్తి-కావలి



మాట్లాడుతున్న ఎంఎల్ఎ రామిరెడ్డి

వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎంఎల్ఎ అభ్యర్థిగా గురువారం 18వ తేదీ ఉదయం తాను నామినేషన్ దాఖలు చేయనున్నట్లు ఎంఎల్ఎ రామిరెడ్డి ప్రతాప్‌కుమార్ రెడ్డి తెలిపారు. బుధవారం స్థానిక ఎంఎల్ఎ నివాసంలో పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ మాట్లాడుతూ ఈ నెల 18వ తేదీన ఉదయం 8గంటలకు కలుగోళ్ల శాంభవి అమ్మవారి దేవస్థానం నుంచి భారీ ర్యాలీగా బయల్దేరి ఆర్‌డిఒ ఆఫీస్ వద్దకు చేరుకొని నామినేషన్, దాఖలు చేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా పార్లమెంట్ అభ్యర్థి వేణుంబాక విజయ సాయిరెడ్డి, రాజ్యసభ సభ్యులు బీద మస్తాన్ రావు, మాజీ శాసనసభ్యులు కాటంరెడ్డి విష్ణువర్దన్ రెడ్డి పాల్గొంటారని తెలిపారు. నియోజకవర్గం నుంచి కార్యకర్తలు, నాయకులు, అభిమానులు భారీగా తరలిరావాలని పిలుపునిచ్చారు. సమావేశంలో స్థానిక వైసిపి నాయకులు పాల్గొన్నారు.

ఎన్నికల ప్రచారం

ప్రజాశక్తి-ఉదయగిరి



నా మనవడు వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి మళ్లీ ముఖ్యమంత్రి కావాలని అవ్వాతాతలు మండల కన్వీనర్ దొంతిరెడ్డి వాసుదేవ రెడ్డి ఆధ్వర్యంలో ప్రచారం చేపట్టారు. బుధవారం దుత్తలూరు మండలం రెడ్డిపల్లి పంచాయతీలో మండల పార్టీ అధ్యక్షులు దొంతిరెడ్డి వాసుదేవ రెడ్డి ఆధ్వర్యంలో ఎంఎల్ఎ అభ్యర్థిగా మేకపాటి రాజగోపాల్ రెడ్డిని, ఎంపి అభ్యర్థి విజయసాయి రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరుతూ అవ్వ తాతలు వందలాది వైసిపి దళంతో ఇంటింటా ప్రచారం ముమ్మరంగా చేపట్టారు. ఈ సందర్భంగా వాసుదేవ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రం అభివృద్ధి చెందాలన్నా జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అమలు జరగాలన్నా ఉదయగిరి ప్రాంతంలో మరింతగా అభివృద్ధి వలసలు నిరుద్యోగం పోవాలన్నా రాష్ట్ర ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్మోహన్ రెడ్డి, ఉదయగిరి ఎంఎల్ఎగా మేకపాటి రాజగోపాల్ రెడ్డి గెలుపుతోనే సాధ్యమన్నారు. అందుకు ప్రతి ఒక్కరూ 13వ తేదీ రాష్ట్ర భవిష్యత్తు ఉదయగిరి మెట్ట ప్రాంత అభివృద్ధిని గుర్తు చేసుకొని ఓటు వేయాలన్నారు. కార్యక్రమంలో మండల వైసిపి నాయకులు బోత్ కన్వీనర్లు నాయకులు, కార్యకర్తలు అధికసంఖ్యలో అవ్వ తాతలు మహిళలు పాల్గొన్నారు.

సంక్షేమ ప్రభుత్వమే లక్ష్యం

ప్రజాశక్తి-సీతారామపురం



ప్రచారం నిర్వహిస్తున్న పి సి అల్లూరు రాజు

పేదల సంక్షేమమే జగనన్న ప్రభుత్వం లక్ష్యమని రాష్ట్ర బీసీ కార్పొరేషన్ డైరెక్టర్, సీతారామపురం బిట్ -1 ఎంపిటిసి పిసి అల్లూరురాజు పేర్కొన్నారు. ఆయన బుధవారం తురకపాలెం, సీతారామపురం ప్రాంతాల్లో పర్యటించి ఇంటింటా ప్రచార కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అనేక సంక్షేమ పథకాలు ప్రజలకు అందించడం ద్వారా ప్రతి పేదవాడు వైసిపిపై అత్యంత అభిమానం చూపుతున్నార న్నారు. ఉదయగిరి నియోజకవర్గ ఎంఎల్ఎ అభ్యర్థి మేకపాటి రాజగోపాల్ రెడ్డి, నెల్లూరు ఎంపి అభ్యర్థి వేణుంబాక విజయసాయిరెడ్డిలకు మద్దతుగా బుధవారం ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా పిసి అల్లూరు రాజు మాట్లాడుతూ రాష్ట్రంలో సంక్షేమ పాలన అందిస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని తిరిగి ఆదరించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ప్రతి గ్రామంలో సచివాలయం వలంటీర్ వ్యవస్థ ద్వారా పథకాలు లబ్ధిదారులు ఇళ్ల వద్దకే చేరాయన్నారు. ఉదయగిరి ఎంఎల్ఎగా మేకపాటి రాజగోపాల్‌రెడ్డి, ఎంపిగా విజయ సాయి రెడ్డిలను గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. కార్యక్రమంలో జిల్లా వైసిపి యూత్ జాయింట్ సెక్రటరీ పాలగిరి ముద్దుకృష్ణమరాజు, మండల కోఆప్షన్ సభ్యులు షేక్ పెద్దపులి హైదర్‌అలీ, మండల వైసిపి యూత్ అధ్యక్షుడు కనుమర్లపూడి పవన్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

టిడిపిలో పలువురు చేరిక

ప్రజాశక్తి-కావలి



కావలి పట్టణంలోని పలు వార్డుల నుండి, అలాగే బోగోలు నుండి పలువురు మహిళా నాయకులు టిడిపిలో చేరారు. బుధవారం కావలి పట్టణంలోని టిడిపి కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో షేక్ హజరత్, షేక్ సబ్బు ఆధ్వర్యంలో కావలి పట్టణంలోని 11వ వార్డుకు చెందిన ఆత్మకూరు నాగలక్ష్మి, 9వ వార్డుకు చెందిన మొగల్ రహమత్, బోగోలు మండలం నుండి జి.వేలాంగిని, తదితరులు తెలుగుదేశం పార్టీలో చేరారు. వీరికి ఎన్‌డిఎ కూటమి కావలి అసెంబ్లీ అభ్యర్థి కావ్య క్రిష్ణారెడ్డి టిడిపి కండువాలు కప్పి తెలుగుదేశం పార్టీలోకి సాధరంగా ఆహ్వానించారు. పార్టీలో సముచిత స్థానం కల్పిస్తామని తెలిపారు. కావలి పట్టణం 26వ వార్డుకు చెందిన శ్రీకాంత్, కరాది కుమార్ రెడ్డి, షేక్.అల్లాభక్షు, 26వ వార్డు టిడిపి సీనియర్ నాయకులు గంగినేని వెంకటేశ్వర్లు నాయుడు ఆధ్వర్యంలో టిడిపిలో చేరారు. వైసిపిని వీడి టిడిపిలో చేరారు. కావలి టిడిపి కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఎంఎల్ఎ అసెంబ్లీ అభ్యర్థి కావ్య క్రిష్ణారెడ్డి వారికి తెలుగుదేశం పార్టీ కండువా కప్పి తెలుగుదేశం పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో సముచిత స్థానం కల్పిస్తామని హామీనిచ్చారు. పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ కావ్య క్రిష్ణారెడ్డి చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు చూసి, కావలి ని అభివృద్ధి చేస్తాడన్న నమ్మకంతో తెలుగుదేశం పార్టీలో చేరామన్నారు.

ప్రజాశక్తి-కావలి : కావలి పట్టణం 10వ వార్డులోని ముస్లిం వైసిపి నాయకులు తెలుగుదేశం పార్టీలో చేరారు. కావలి టిడిపి కార్యాలయంలో 10వ వార్డు టిడిపి నాయకులు మేడికొండ సుకుమార్, ఎల్లంటి వెంకటేశ్వర్లు, షేక్ గౌస్‌బాషా, షేక్ హఫీజ్ ఆధ్వర్యంలో బుధవారం జరిగిన కార్యక్రమంలో షేక్ ఖలీల్, షేక్ గౌషియా, షేక్ హమ్‌రాజ్, తదితరులు వైసిపిని వీడి తెలుగుదేశం పార్టీలో చేరారు. వీరికి కావలి ఎంఎల్ఎ అభ్యర్థి కావ్య క్రిష్ణారెడ్డి టిడిపి కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ ముస్లిముల బాగోగులను పట్టించుకుంటున్న ఏకైక నాయకుడు కావ్య క్రిష్ణారెడ్డి అని, ఆయన ముస్లిములకు ఇస్తున్న ప్రాధాన్యత, భరోసాతో టిడిపిలో చేరామన్నారు.

ప్రజాశక్తి-బిట్రగుంట : బోగోలు మండలం కోళ్లదిన్నె గ్రామానికి చెందిన పలువురు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేతలు బుధవారం తెలుగుదేశం పార్టీలో చేరారు. కావలి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో గొల్లపల్లి మౌళి, సమాధి రమేష్, మొక్కా ఆనంద్, పులి పుల్లయ్య, మానికల శీనయ్య, పొట్లూరి వెంకట్వేశ్వర్లు, పొట్లూరి శ్రీకాంత్, పల్లెబోయిన ప్రసాద్, పల్లెబోయిన శీనయ్య, తదితరులు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరారు. వీరికి ఎన్‌డిఎ కూటమి కావలి అసెంబ్లీ అభ్యర్థి కావ్య క్రిష్ణారెడ్డి టిడిపి కండువాలు కప్పి తెలుగుదేశం పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. కావ్య క్రిష్ణారెడ్డి ఇస్తున్న హామీలు, ఆయనపై గల నమ్మకంతో గ్రామాలకు గ్రామాల ప్రజలు తెలుగుదేశం పార్టీ వైపు ఆకర్షితులై తెలుగుదేశం పార్టీలో చేరి, ఆ గ్రామాలను టిడిపికి కంచుకోటలుగా మారుస్తున్నారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన నేతలు మాట్లాడుతూ కావ్య క్రిష్ణారెడ్డి చేస్తున్న సేవా కార్యక్రమాలను చూసి టిడిపిలో చేరడం జరిగిందన్నారు. కావలి అభివృద్ధి కావ్యతోనే సాధ్యమని వారు తెలిపారు. కార్యక్రమంలో ఒంటేరు ప్రసన్న కుమార్, ఒంటేరు మాల్యాద్రి, మంచాల కొండయ్య, ఒంటేరు పెనుకొండయ్య, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-బిట్రగుంట : బోగోలు మండలం కమ్మపాలెం వైసిపి నుండి పలువురు టిడిపిలో చేరారు. బుధవారం బోగోలు మండలంలో జరిగిన ప్రచార కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు బట్టిపాటి ప్రభాకర్, కొమ్మి ఆనంద్, తదితరులు టిడిపిలో చేరారు. వీరికి కావలి అసెంబ్లీ అభ్యర్థి కావ్య క్రిష్ణారెడ్డి తెలుగుదేశం పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీలో నూతనంగా చేరిన ప్రతి ఒక్కరికి పార్టీలో సముచిత స్థానం ఉంటుందని పార్టీ గెలుపునకు సమిష్టిగా పనిచేద్దాం అని తెలిపారు. కార్యక్రమంలో బోగోలు మండల అధ్యక్షులు మాలేపాటి నాగేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి ఎల్.సుధీర్, రాష్ట్ర కార్యదర్శి పమిడి రవికుమార్ చౌదరి, కమ్మపాలెం గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

'మాలేపాటి'కి సన్మానం



ప్రజాశక్తి-కావలి

తమ పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు అసలైన విధేయత ప్రదర్శించిన ఘనత కావలి నియోజకవర్గ పూర్వ బాధ్యులు మాలేపాటి సుబ్బానాయుడుకే దక్కుతుందని తెలుగుదేశం పార్టీ కావలి ముఖ్య నాయకులు మలిశెట్టి వెంకటేశ్వర్లు, మన్నవ రవిచంద్ర సంయుక్తంగా పేర్కొన్నారు. బుధవారం మాలేపాటికి తెలుగుదేశం రాష్ట్ర ఉపాధ్యక్ష పదవి లభించడంపై ఘనసన్మానం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీ అధికారంలోకి రాగానే ఆయనకు మరింత సముచిత గౌరవం దక్కాలని ఆకాంక్షించారు. ఆయనతోపాటు తాము కూడా జన్మతా తెలుగుదేశం పార్టీకి వీర విధేయులమని గుర్తు చేశారు.

జనసేనలో చేరికలు

ప్రజాశక్తి-అనంతసాగరం

మండలంలోని లక్కరాజుపాలెం గ్రామానికి చెందిన 15 మంది ఆత్మకూరు నియోజకవర్గం జనసేన ఇన్‌ఛార్జి నలిశెట్టి శ్రీధర్ సమక్షంలో జనసేన పార్టీలో చేరారు. ఈ సందర్భంగా శ్రీధర్ 15 మందిని ఆహ్వానించి పార్టీ కండువాను కప్పారు. కార్యక్రమంలో జనసైనికులు, తదితరులు పాల్గొన్నారు.

మధుసూదన్‌రెడ్డికి సన్మానం

ప్రజాశక్తి-అనంతసాగరం



వరికుంటపాడు టిడిపి సీనియర్ నాయకులు పాతపాటి మధుసూదన్‌రెడ్డి గ్రామానికి విచ్చేసిన సందర్భంగా బుధవారం మూడు గ్రామాల టిడిపి నాయకులు, కార్యకర్తలు ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆనం రామనారాయణరెడ్డి, వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి గెలుపు కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు ఎస్.అంజయ్య, తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న కాంగ్రెస్ ఎంపి అభ్యర్థి కొప్పుల రాజు

అభివృద్ధికి సహకరించండి

ప్రజాశక్తి-అనంతసాగరం

కాంగ్రెస్ పార్టీతో అభివృద్ధి జరుగుతుందని, కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపునకు సహకరించాలని నెల్లూరు ఎంపి అభ్యర్థి కొప్పుల రాజు ప్రజలను కోరారు. నెల్లూరు జిల్లా మాజీ కలెక్టర్, కాంగ్రెస్ పార్టీ నెల్లూరు ఎంపి అభ్యర్థి కొప్పుల రాజు బుధవారం మండల కేంద్రంలోని రాజు కాలనీలో సందర్శించారు. ఈ మేరకు ప్రజలు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా కలెక్టర్‌గా విధులు నిర్వహించేటప్పుడు పేదప్రజల స్థితి గతులను తెలుసుకొని వారి అభివృద్ధికి అనేక కార్యక్రమాలను చేపట్టి అహర్నిశలు కృషి చేశామన్నారు. జిల్లాలో నిరక్షరాస్యతను నిర్మూలించేందుకు రాత్రి సమయంలో వలంటీర్లతో విద్యాభ్యాసం చెప్పించే వారమన్నారు. త్వరలో జరగబోయే సార్వత్రిక ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ నెల్లూరు ఎంపి అభ్యర్థిగా తాను, ఆత్మకూరు నియోజకవర్గ ఎంఎల్ఎ అభ్యర్థి చేవూరు శ్రీధర్‌రెడ్డి పోటీ చేస్తున్నామని ప్రజలందరూ తమను మెజారిటీతో గెలిపించాలని కోరారు. వారివెంట వేము హరిబాబు, మస్తాన్, దామోదర్, వేము పెంచలయ్య, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఐదేళ్లలో అభివృద్ధి శూన్యం

ప్రజాశక్తి-వరికుంటపాడు


కాకర్ల సురేష్‌ను ఆశీర్వదిస్తున్న దృశ్యం

వైసిపి ఐదేళ్ల పాలనలో అభివృద్ధి చేసిందేమీ లేదని, రాష్ట్రాన్ని తాకట్టుపెట్టి అప్పుల పాలు చేసి ప్రజల నెత్తిన భారం మోపాడని, ఈ ఐదేళ్ల కాలంలో జగన్ చేసిన పని ఒక్కటే ప్రజలకు ఇచ్చిన మాట నెరవేర్చకుండా మాట తప్పడం.. మాట తప్పే నైజం గల జగన్ ఇదొక్కటి మాత్రమే కచ్చితంగా చేశాడని ఉదయగిరి నియోజకవర్గం ఉమ్మడి ఎంఎల్ఎ అభ్యర్థి కాకర్ల సురేష్ అన్నారు. మండలంలోని జడదేవి, తూర్పు చెన్నంపల్లి, అలివేలు మంగాపురం, బోయమడుగు, కాంచెరువు, గువ్వాడి, ఇసుకపల్లి, ఎన్.బి కాలనీ, జి కొండారెడ్డి పల్లి, గ్రామాలలో బుధవారం ఎన్నికల ప్రచారం పాల్గొన్నారు. పలు గ్రామాలలో ఎన్‌డిఎ కూటమి కార్యకర్తల మధ్య ప్రచారం భారీగా సాగింది. ఈ ఎన్నికల ప్రచారానికి ప్రజల నుండి అపూర్వ లభించింది. ఈ ప్రచారంలో భాగంగా కాకర్ల సురేష్ ప్రతి ఇంటికి తిరిగి అధికారంలోకి రాగానే ఎన్‌డిఎ ప్రభుత్వంలో ముఖ్యమంత్రిగా చంద్రబాబు చేయబోయే అభివృద్ధి పనులు గూర్చి తెలిపారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ చంద్రా మధుసూదన్ రావు, వెంకయ్య, ఉమామహేశ్వరరావు, బాల గురవరెడ్డి, వైస్‌ఎంపిపి మధు, వెంగమ నాయుడు, కొండలరావు యాదవ్, లాబాన్, తదితరులు పాల్గొన్నారు.



టిడిపిలో పలువురు చేరిక

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

ఆత్మకూరు నియోజకవర్గం టిడిపి కూటమి అభ్యర్థి ఆనం రామనారాయణ రెడ్డి సమక్షంలో బుధవారం రవితేజ కళ్యాణ మండపం టిడిపి కార్యాలయంలో పలువురు వైసిపి నుండి టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా ఆనం రామనారాయణ రెడ్డి టిడిపి కండువా కప్పి వారిని సాదరంగా ఆహ్వానించారు. ఆత్మకూరు అభివృద్ధి జరిగిందంటే మాజీ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి వల్లనేనని కాబట్టి ఆయనను ఆత్మకూరు ఎంఎల్‌ఎగా గెలిపించుకుంటే ఆత్మకూరు శరవేగంగా అభివృద్ధి చెందుతుందనే టిడిపిలో చేరామని వారు తెలియజేశారు.. వైసిపి నుండి టిడిపిలో తీర్థం పుచ్చుకున్న వారిలో 16వ వార్డ్ నుంచి వైసిపి సీనియర్ నాయకులు బషీర్ వీరితో పాటు మరో 15 కుటుంబాలు, 17వ వార్డ్ నుంచి సయ్యద్ కరిముద్దీన్, వజిద్ వీరితో పాటు మరో 20 కుటుంబాలు మున్సిపల్ వైస్‌చైర్మన్ సర్దార్ ఆధ్వర్యంలో టిడిపిలో చేరారు. 19వ వార్డ్ శివాలయం నుంచి మస్తాన్, నాగుర్, సుభాని వీరితో పాటు మరో 20 కుటుంబాలు తెలుగుదేశం పార్టీలో చేరాయి. వీరందరూ సీనియర్ నాయకులు చల్లా రవి ఆధ్వర్యంలో టిడిపిలో చేరారు. కార్యక్రమంలో ఎంపిపి కేత వేణుగోపాల్ రెడ్డి, తాళ్లూరి. గిరినాయుడు, రవీంద్ర రెడ్డి, తుమ్మల చంద్ర రెడ్డి, కౌన్సిలర్‌లు, నాయకులు పాల్గొన్నారు.

కొండాయపాలెంలో ప్రచారం

ప్రజాశక్తి-ఉదయగిరి


ప్రచారం నిర్వహిస్తున్న టిడిపి నేతలు

కొండాయపాలెం పంచాయతీలో ఎన్నికల ప్రచారంను రాష్ట్ర టిడిపి కార్యదర్శి మన్నేటి వెంకటరెడ్డి విస్తృతంగా చేపట్టారు. బుధవారం మండల పరిధిలోని కొండాయపాలెం పంచాయతీలో మాసాయిపేట, గానుగపెంటపల్లి గ్రామాలలో ఎన్నికల ప్రచారాన్ని టిడిపి మండల నాయకులతో కలసి గడప గడపను రాష్ట్ర టిడిపి కార్యదర్శి మన్నేటి వెంకటరెడ్డి విస్తృతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ఇంటింటికి వెళ్లి సూపర్ 6 పథకాలను గురించి ప్రజలకు వివరించారు. 2019లో ఆగిన అభివృద్ధి, సంక్షేమ పథకాలు యథావిధిగా కొనసాగాలంటే నారా చంద్రబాబు నాయుడును ముఖ్యమంత్రిని చేసుకోవాలన్నారు. అంతే కాకుండా రాష్ట్రంలో జరుగుతున్న రాక్షస పాలనను అంతమొందించేందుకు ప్రజలు సిద్ధంగా ఉండాలన్నారు. ఉదయగిరి నియోజకవర్గంలో గడిచిన ఐదు సంవత్సరాలో ఎలాంటి అభివృద్ధి జరగలేదని తెలిపారు. మే 13న జరిగే పోలింగ్ రోజు ఓటు అనే ఆయుధంతో వైసిపికి బుద్ధిచెప్పేందుకు ఓటర్లు సిద్ధంగా ఉన్నారన్నారు. టిడిపి ప్రకటించిన ఉమ్మడి ఎంఎల్ఎ అభ్యర్థి కాకర్ల సురేష్‌ను అదేవిధంగా టిడిపి నెల్లూరు ఎంపి అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిలను అఖండ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. అనంతరం పలువురు నాయకులు మన్నేటిని పూలమాలు శాలువాలతో సత్కరించారు. కార్యక్రమంలో ఉదయగిరి మండల పరిశీలకులు గంగాధర్, టిడిపి మండల కన్వీనర్ బయ్యన్న, టిడిపి సీనియర్ నాయకులు ఓబులు రెడ్డి, గూడూరు వెంకటేశ్వరావు, సర్పంచ్ వరలక్ష్మి, శ్రీరాములు, నారాయణరెడ్డి, కృష్ణారెడ్డి, జనసేన, బిజెపి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

వైసిపిలో చేరికలు

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్



చేజర్ల మండలం పెరుమాళ్ళపాడు, తూర్పు కంభంపాడు గ్రామాలకు చెందిన పలువురు టిడిపిని వీడి బుధవారం చేజర్ల మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు తూమాటి విజయభాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో ఆత్మకూరు ఎంఎల్ఎ మేకపాటి విక్రమ్ రెడ్డి సమక్షంలో వైసిపిలో చేరారు. పెరుమాళ్ళపాడు గ్రామానికి చెందిన వైసిపి నాయకులు సయ్యద్ అజ్మీర్, మస్తాన్ గ్రామంలోని పలు ఎస్‌సి ఎస్‌టి మైనార్టీ వర్గాలకు చెందిన వారిని వైసిపిలో చేర్పించారు. రానున్న ఎన్నికల్లో జగనన్న సిఎంగా చేసుకునేందుకు విక్రమన్నను రెండవసారి ఎంఎల్‌ఎగా గెలిపించేందుకు భాగస్వామ్యం అవుతామని పార్టీలో చేరిన వారు తెలిపారు.

ప్రజాశక్తి-కావలి : కావలి పట్టణం 26వ వార్డుకు చెందిన శ్రీకాంత్, కరాది కుమార్ రెడ్డి, ఎస్‌కె అల్లాభక్షు, కావలి పట్టణంలోని 40వ వార్డుకు చెందిన టిడిపి అభిమానులు బుధవారం వైసిపిలో చేరారు. వారికై వారే స్వచ్ఛందంగా శాసనసభ్యుడు రామిరెడ్డి ప్రతాప్‌కుమార్ రెడ్డి నివాసానికి తరలివచ్చి కావలి ఎంఎల్ఎ రామిరెడ్డి ప్రతాప్‌కుమార్ రెడ్డిని కలిసి పార్టీలో చేరుతామంటూ అడగటం అందరినీ ఆశ్చర్యపర్చింది. ఊహించని విధంగా ఇలా ప్రజలు తెలుగుదేశంపై వ్యతిరేకతతో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిపై అన్నివర్గాలలో ఆదరాభిమానాలు నెలకొని ఉన్నాయనేందుకు ఇదే నిదర్శనమన్నారు. ఈ సందర్భంగా కావలి ఎంఎల్ఎ రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డిని పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. కార్యక్రమంలో సుల్తాన్, నాయబ్, అన్వర్ పవన్, దినకర్, అభిలాష్, జిత్తు, యేసు, నాయబ్, శ్రీకాంత్, రషీద్, కార్తీక్, ఇంతియాజ్, షరీఫ్, షకీల, షర్మిల, వాహబ్ జాన్, మెహరున్నీసా, మస్తాన్ వలీ వైసిపి చేరినట్లు తెలిపారు.



ప్రజాశక్తి-ఇందుకూరుపేట : మండలంలోని నరసాపురం గ్రామంలో గిరిజన నేత ఎందేటి సురేంద్ర 200మంది కార్యకర్తలతో కోవూరు నియోజకవర్గ వైసిపి యువజన విభాగ అధ్యక్షులు నల్లపరెడ్డి రంజిత్‌కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో వైసిపిలో చేరారు. ఈ సందర్భంగా రంజిత్ కుమార్‌రెడ్డి కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పేదలందరూ జగన్ వైపే ఉన్నారన్నారు. నిత్యం ప్రజల్లో తిరిగే వ్యక్తి నల్లపరెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి అని అన్నారు. గిరిజనులంతా ఒక్కటై సురేంద్ర ఆధ్వర్యంలో వైసిపిలో చేరడం సంతోషంగా ఉందన్నారు. వైసిపి ప్రభుత్వం ఎప్పుడు పేదలకు అండగా నిలుస్తుందని తెలిపారు. ఎంపిగా విజయసాయిరెడ్డిని, ఎంఎల్‌ఎగా ప్రసన్నకుమార్ రెడ్డిని గెలిపించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో జొన్నవాడ ఆలయ చైర్మన్ మావులూరు శ్రీనివాసులురెడ్డి, రాష్ట్ర పశుగణాభివృద్ధి సంస్థ చైర్మన్ గొల్లపల్లి విజయకుమార్ యాదవ్, యువ నాయకులు బట్టేపాటి నరేందర్ రెడ్డి, మాజీ జెడ్‌పిటిసి బందెల వెంకట రమణయ్య, నరసాపురం సర్పంచ్ తాతా సురేంద్ర, ఎస్‌కె జలీల్, ముంగర వెంకటేశ్వర్లు, వైసిపి నాయకులు పాల్గొన్నారు.





మెట్ట ప్రాంతాలను అభివృద్ధి చేస్తాం..

ప్రజాశక్తి-మర్రిపాడు : వైసిపి అధికారంలోకి వచ్చిన తరువాత మెట్ట నియోజకవర్గాలను అభివృద్ధి చేస్తామని మాజీ ఎంపి రాజమోహన్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు మండలంలోని పాతఅల్లంపాడు, పెద్ద అల్లంపాడు గ్రామాలలో ఆయన రచ్చబండ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసిపి నుండి వెళ్లిపోయిన వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి టిడిపి నెల్లూరు ఎంపి అభ్యర్థిగా నిలబడ్డారని, ఆనం రామనారాయణరెడ్డి ఆత్మకూరు నియోజకవర్గ అభ్యర్థులుగా నిలుచున్నారన్నారు. జిల్లాలో ఎన్నడూ లేని విధంగా పార్టీ నాయకులను ప్రలోభాలకు గురిచేస్తూ ప్యాకేజీలు అందజేస్తూ వారిని పార్టీలో చేర్చుకుంటున్నారని, దాని వల్ల వైసిపికి మేలే చేకూరిందన్నారు. ఐదేళ్లలో ప్రతి గ్రామం అభివృద్ధిలోకి వచ్చిందన్నారు. ప్రతిపక్ష అభ్యర్థి ఆనం రామనారాయణరెడ్డి అనేక అర్థరహిత విమర్శలు చేస్తున్నారని, విమర్శలకు త్వరలోనే సమాధానాలు చెబుతారన్నారు. ఎఎస్‌పేటలో జరిగిన కార్యక్రమంలో ఆనం రామనారాయణరెడ్డి చేసిన వ్యాఖ్యలపై సవాల్ చేస్తున్నామని, ఆయన చేసిన విమర్శలు నిజమని నిరూపించాలన్నారు. వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ఎంపి అభ్యర్థిగా వచ్చిన తరువాతే ఆత్మకూరు నియోజకవర్గంలో ఆనం రామనారాయణరెడ్డి తిరుగుతున్నారన్నారు. అంతకుముందు ఆత్మకూరు కాకుండా వెంకటగిరికి వెళ్లిపోయిన ఆనం మళ్లీ వేమిరెడ్డి అందజేసిన ప్యాకేజీలతో రాజకీయాలు చేస్తున్నారని తెలిపారు. ఆయనకు త్వరలోనే సరైన సమాధానం చెబుతామన్నారు. కార్యక్రమంలో మండల జెసిఎస్ కన్వీనర్ సిద్ధంరెడ్డి మోహన్ రెడ్డి, మాజీ కన్వీనర్ శ్రీనివాసులు నాయుడు, కన్వీనర్ సుబ్బిరెడ్డి, రాష్ట్ర సేవా ప్రధాన కార్యదర్శి కృష్ణ ప్రసాద్ రెడ్డి, మండల బూత్‌లో వాళ్ల మేనేజర్ వేణుగోపాల్ రెడ్డి, ఏపిలగుంట ఎంపిటిసి హజరత్ రెడ్డి, జిల్లా మైనార్టీసెల్ కార్యదర్శి మౌలాలి, అల్లంపాడు వైస్ ప్రెసిడెంట్ గువ్వల వెంకటరెడ్డి, వైసిపి నాయకులు దశరథ రామిరెడ్డి, గౌస్‌బాషా, కొండయ్య పాల్గొన్నారు.

మృతుల కుటుంబానికి పరామర్శ

ప్రజాశక్తి-జలదంకి



చామదల గ్రామంలో రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన దావులూరి శ్రీనివాసులు, లక్ష్మమ్మ వారి కోడలు మనవడు, వారి కుటుంబ సభ్యుల మృతదేహాలకు ఉదయగిరి ఉమ్మడి ఎంఎల్ఎ అభ్యర్థి కాకర్ల సురేష్ పూల మాలలు వేసి నివాళులర్పించారు. కావలి మండలం ముంగమూరు తోటల వద్ద రోడ్డు ప్రమాదంలో జలదంకి మండలం చామదల గ్రామంలో ఒకే కుటుంబానికి చెందిన ఐదుగురు మృత్యువాత పడిన సంఘటనతో ఎస్‌సి కాలనీలో తీవ్ర విషాదఛాయలు అలుముకున్న విషయం తెలుసుకున్న కాకర్ల సురేష్ బుధవారం చామదల గ్రామానికి చేరుకుని మృతదేహాలకి పూల మాలలు వేసి నివాళులర్పించారు. కాకర్ల వెంట మండల కన్వీనర్ మధుమోహన్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు వంటేరుజయ చంద్రారెడ్డి, నియోజకవర్గ రైతు అధ్యక్షులు భాస్కర్ రెడ్డి, అంకయ్య చౌదరి, చిన్న, జి ప్రసాద్, మునగాల తిరుమలరెడి, మొనగాల వెంకటేశ్వర రెడ్డి, మాజీ ఎంపిటిసి కృష్ణారెడ్డి, మాజీ సర్పంచ్ తిరుమల, కాకర్ల వెంకట్, మండల నాయకులు పాల్గొని నివాళులర్పించారు.

మేకపాటి నివాళులు...

చామదల గ్రామానికి చెందిన ఐదుగురు వ్యక్తులు మంగళవారం కావలి మండలం మంగమూరు తోటల వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో దుర్మరణం చెందిన విషయం తెలిసిందే. ఉదయగిరి నియోజకవర్గం వైసిపి అభ్యర్థి మేకపాటి రాజగోపాల్ రెడ్డి బుధవారం మృతి చెందిన వారిని సందర్శించి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. మృతుల కుటుంబాలకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఇలాంటి సంఘటన జరగడం దురదృష్టకరమన్నారు. బాధిత కుటుంబాలకు అండగా ఉంటామని ఆయన భరోసానిచ్చారు. మేకపాటి వెంట మండల కన్వీనర్ పాలవల్లి మాలకొండా రెడ్డి, సొసైటీ అధ్యక్షులు కేతిరెడ్డి రవీంద్ర రెడ్డి, పసుపులేటి ప్రసాదు, పెద్ద లక్ష్మీ నర్సారెడ్డి, చిన్నబయ్య, మండలంలోని వైసిపి నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

కమ్మపాలెంలో బైక్ ర్యాలీ

ప్రజాశక్తి-బిట్రగుంట



వైసిపి పాలనలో రాష్ట్ర భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారిందని కావలి ఎన్‌డిఎ కూటమి అభ్యర్థి దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి పేర్కొన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం బోగోలు మండలంలోని కమ్మపాలెం, సోమేశ్వర పురం, బిజివి కండ్రిక, ఎస్ జీవి కండ్రిక, జక్కేపల్లి గూడూరు గ్రామాల్లో పర్యటించిన కావ్య క్రిష్ణారెడ్డికి ప్రతీ గ్రామంలో మహిళలు మంగళ హారతులతో ఘణ స్వాగతం పలుకుతూ బ్రహ్మరథం పట్టారు. ఈ సందర్భంగా కావ్య క్రిష్ణారెడ్డి మాట్లాడుతూ మే 13న జరిగే ఎన్నికల్లో కావలి ఎంఎల్ఎ అభ్యర్థిగా పోటీ చేస్తున్న తనను, నెల్లూరు పార్లమెంటు అభ్యర్థిగా పోటీ చేస్తున్న వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిని మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు. ఎన్‌డిఎ కూటమి అధికారంలోకి రాగానే సూపర్ సిక్స్ పథకాలతో రాష్ట్ర ప్రజలందరి జీవితాలలో కొత్త వెలుగులు నింపుతామన్నారు. ఎన్నికలు వస్తే డ్రామాలు ఆడటం వైసిపి నాయకులకు పరిపాటయిందని, వైసిపి నాయకులు నయవంచనకు మారుపేరని, పోయిన ఎన్నికల్లో ఓటు వేసిన అన్ని వర్గాల వారిని నట్టేట ముంచారని, వారు చెప్పే కల్లబొల్లి కబుర్లకు మోసపోవద్దని ప్రజలను కోరారు. వచ్చే ఎన్నికల అనంతరం ఏర్పడే కూటమి ప్రభుత్వంలో లోకల్ మేనిఫెస్టోలో తెలిపిన ప్రతి హామీని నెరవేర్చి రుణం తీర్చుకుంటామన్నారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు మాలేపాటి నాగేశ్వరరావు, రాష్ట్ర కార్యదర్శి పమిడి రవికుమార్, జిల్లా నాయకులు సుదీర్ బాబు, దావీదు, కాంట్రా రఘురాం నాయుడు, బోగోలు మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వెంకటరమణయ్య ఎంపిక

ప్రజాశక్తి-అనంతసాగరం

మండలంలోని పాతాళ్లపల్లి గ్రామానికి చెందిన కానగల వెంకట రమణయ్యను నేషనల్ రిపబ్లిక్ పార్టీ ఆఫ్ ఇండియా ఎపి వైస్ ప్రెసిడెంట్‌గా జాతీయ అధ్యక్షులు అడ్వకేట్ జి.ఎల్.గుప్తా జాతీయ కోఆర్డినేటర్ ఫసల్ ఎన్నిక చేసినట్లు ప్రకటించారు. ప్రస్తుతం ఆయన నేషనల్ రిపబ్లిక్ పార్టీ ఆఫ్ ఇండియా జిల్లా శాఖ అధ్యక్షులుగా ఉన్నారు. పార్టీ కోసం కష్టపడి పని చేస్తున్నారని తెలిపారు. రాష్ట్ర అధ్యక్షులు పిడుగు చంద్రయ్యతో కలిసి రాష్ట్ర వ్యాప్తంగా పార్టీనీ బలోపేతం చేస్తున్నారన్నారు. పార్టీ ఆయన పనితనాన్ని గ్రహించిన జాతీయ నాయకులు గుర్తించి రాష్ట్ర శాఖ ఉపాధ్యక్షులుగా ఎన్నిక చేశామన్నారు. ఈ సందర్భంగా రమణయ్య విలేకరులతో మాట్లాడుతూ తనకు ఈ అవకాశం కల్పించిన జాతీయ అధ్యక్షులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ ఎన్నికకు సహకరించిన రాష్ట్ర అధ్యక్షులు పిడుగు చంద్రయ్య, కడప జిల్లా అధ్యక్షులుకు, ఒంగోలు జిల్లా అధ్యక్షులు, గుంటూరు జిల్లా అధ్యక్షులు ప్రకాశం, బాపట్ల, కృష్ణ, ఎన్‌టిఆర్ జిల్లాల అధ్యక్షులకు ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్ర అధ్యక్షులు చంద్రయ్యతో కలిసి పార్టీనీ రాష్ట్ర మంతట విస్తృతంగా పర్యటించి పార్టీనీ మారుమూల గ్రామాల్లోనికి తీసుకోని పోతామన్నారు.



అగ్నిప్రమాదాల నివారణకు మాక్‌డ్రిల్

ప్రజాశక్తి-మర్రిపాడు

అగ్నిమాపక వారోత్సవాలలో భాగంగా నాల్గవ రోజు మండల కేంద్రంలోని అపార్ట్‌మెంట్స్, నివాస గృహాలలో అగ్ని ప్రమాదాలు సంభవించినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై బుధవారం అగ్నిమాపక సిబ్బంది మాక్‌డ్రిల్ నిర్వహించారు. మంటలు వ్యాప్తి చెందినప్పుడు వాటిని అదుపు చేయడంతో పాటు తోటి వారిని ఏవిధంగా రక్షించాలో సిబ్బంది మాక్ డ్రిల్ రూపంలో ప్రజలకు చేసి చూపించారు. ప్రమాదాల నుండి ఆస్తులు ప్రాణాలు కాపాడుకునేందుకు అధికారులు ప్రదర్శించే ధైర్య సాహసాలు కళ్ళకు కట్టినట్లు చూపించారు. ఈ అగ్నిమాపక వారోత్సవాలు ఏప్రిల్ 20 వరకు నిర్వహించ నున్నట్లు వారు తెలియజేశారు.



వరిపైరుకు నీరు లేకపోవడంతో ఎండి పోతున్న వరి నాట్లు

సాగు నీరు ఇవ్వాలి

ప్రజాశక్తి-అనంతసాగరం

మండలంలోని ఉత్తర కాలువ సమీపంలోని ఉప్పల పాడు, ముస్తాపురం గ్రామాలలో రైతులు 500 ఎకరాలలో వరి నారులు వేశారు. జలాశయంలో నీరు తక్కువగా ఉండడంతో అధికారులు మూడు రోజుల కు ఒకసారి కాలువకు నీటిని విడుదల చేస్తున్నారు. అయితే తడి నారు ముళ్ల వేశామని నీళ్ల రాకపోతే పైర్లు ఎండిపోతాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయం గురించి రైతులు ప్రాజెక్ట్ అధికారులను అడగ్గా కలెక్టర్ నుంచి ఉత్తర్వులు అందితే నీటిని విడుదల చేస్తామని అధికారులు చెబుతున్నారని తెలిపారు. ఉన్నతాధికారులు స్పందించి పంటలు ఎండిపో కుండా చూడాలని కోరారు.

త్రిమూర్తులకు వైసిపి టిక్కెట్ ఇవ్వొద్దు..

ప్రజాశక్తి-అల్లూరు



దళితుల శిరోముండనం కేసులో శిక్ష పడిన త్రిమూర్తులకు వైసిపి టిక్కెట్ ఇవ్వొద్దు అని దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షులు ఎస్.మల్లి పేర్కొన్నారు. ఈ మేరకు బుధవారం అల్లూరు అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన తెలిపి విగ్రహానికి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఎస్.మల్లి మాట్లాడుతూ 1996వ సంవత్సరం లో తూర్పుగోదావరి జిల్లా రామచంద్రపురంలో ఐదుమంది దళితుల్లో ఇద్దరు ఇసుక మాపియాకు అడ్డు వస్తున్నారని, కట్టేసి పోలీస్‌స్టేషన్‌లో గుండుగీసి ఊరేగించిన అప్పటి రామచంద్రాపురం ఎంఎల్‌ఎ తోట త్రిమూర్తులకు జరిగిన సంఘటనకు సంబంధించి విశాఖపట్టణం కోర్టు మంగళ వారం 18నెలల శిక్ష తక్కువుగా వేయడం దారుణమైన విషయమన్నారు. రాష్ట్రపతి విషయం కలుగచేసుకొని న్యాయంలో జాప్యం జరుగుతుందని మందలించడంతో నాలుగు నెలల నుండి విచారణ మొదలు పెట్టి ఇప్పుడు శిక్ష ఖరారు చేశారన్నారు. గుండుగీసి ఊరేగించిన కేసులో 18నెలల శిక్ష వేయడం డబ్బున్న వారికి ఒక చట్టం, డబ్బులేని వారిక ఒక చట్టంగా ఉంటుందన్నారు. గుండుగీసి ఊరేగించిన వారికి తోట త్రిమూర్తులు మనిషికి రూ.25లక్షల ఇస్తామని చెప్పినా బాధితులు కూటికి లేకపోయినా చస్తాము కానీ గుండు గీసి అవమానించిన వారికి శిక్ష తప్పదని న్యాయం వైపు నిలబడటం సంతోష కరమన్నారు. 28 సంవత్సరాలు అధికార పార్టీ వారు వైఎస్‌ఆర్ పార్టీవారు అటువంటి వారిని కాపాడ టం 2024లో కూడా అతనికి సీటు ఇచ్చి నిలబెట్టడం దళితులను అవమానించడమే అన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో అధికార పార్టీకి ఒక చట్టం, డబ్బులేని వారికి ఒక చట్టం అయిందన్నారు. కోడి కత్తి శ్రీను కేసులో విచారణ లేకుండానే 5సంవత్సరాలు జైలులో శిక్ష అనుభవించారని తెలిపారు. ఈ విధంగా దళితులను ప్రభుత్వాలు అణిచివేస్తున్నా యన్నారు. దానికి నిదర్శనమే తోట త్రిమూర్తుల కేసు అన్నారు. దళతులను గుండుగీసి ఊరేగించిన కేసులో 10 సంవత్సరాలు శిక్ష విధించాలని ఎస్‌సి ఎస్‌టి చట్టం చెబుతుందన్నారు. దళితులకు మరొకసారి అన్యాయం చేశారని అన్నారు. ఎక్కువ శిక్ష పడే వరకూ పోరాడుతామన్నారు. కార్యక్రమంలో సాదు ప్రసాద్, సాదేపల్లి దాసు, కాకాణి వెంకయ్య, దర్శిగుంట వెంకయ్య, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

మైఖేల్ జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి-అనంతసాగరం

మండలం లోని పాతాళ్లపల్లి గ్రామంలో ఆగ్నేష్ మల్టీ పర్పస్ డెవలప్‌మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో మైఖేల్ స్వామి జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఆగ్నేష్ సంస్థ అధ్యక్షులు కానగల వెంకట రమణయ్య మాట్లాడుతూ తమ సంస్థ ద్వారా పేదలకు అన్నదానం, దుస్తులు, పేద విద్యార్థులకు చదువులు చదివించడం, ఆనారోగ్యం తో ఉన్న వారి కోసం మెడికల్ క్యాంపు నిర్వహించి ఉచితంగా డాక్టర్లు ద్వారా మందుల పంపిణీ, తల్లి తండ్రి లేని పేద విద్యార్థుల కు యూనిఫారం, నోట్‌బుక్స్ పంపిణీ చేస్తున్నామ న్నారు. 30మంది పేద వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేశారు.

ప్రజాశక్తి

గురువారం 18 ఏప్రిల్ 2024

అధ్వానంగా పారిశుధ్యం

ప్రజాశక్తి-నెల్లూరు

పట్టణంలో పారిశుధ్యం అధ్వానంగా ఉంది. నవాబుపేట, ఆత్మకూరు బస్టాండ్, స్టోన్‌హౌస్‌పేట, సంతపేట ప్రాంతాల్లో పారిశుధ్యం అధ్వానంగా ఉంది.

అధికారులకు ఎన్నిమార్లు విన్నవించినా ఫలితం శూన్యం. దోమల బెడద కూడా ఎక్కువగా ఉంది. ఇకనైనా సంబంధిత అధికారులు పారిశుధ్య మెరుగునకు కృషిచేయాలని ఆయా ప్రాంతాల వాసులు కోరుతున్నారు.

అరాచకపాలనను గద్దె దింపాలి

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

వైసిపి అరాచక పాలనను గద్దెదించాలని టిడిపి నాయకులు తెలిపారు. జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి చేజర్ల వెంకటేశ్వర రెడ్డి,బీద రవిచంద్రలు మాట్లాడుతూ సమాజంలో అట్టడుగు వర్గాలకు అండగా నిలిచి వారి హక్కులు, సంక్షేమం, అభివృద్ధి కోసం నిరంతరం పాటుపడిన మహనీయులు మహాత్మ జ్యోతిరావు పూలే, బాబు జగ్జీవన్ రామ్, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్‌లని తెలిపారు.రాష్ట్రాన్ని నేడు పాలెగాళ్ళు, పెత్తందారులు, దోపిడ దారులు ఏలుతున్నారన్నారు. జగన్మో హన్ రెడ్డి పదే పదే పెత్తందారులకు.. పేదలకు మధ్య పోటీ అని మాట్లాడం హాస్యాస్పదంగా ఉంద న్నారు. ఐదేళ్ల ముఖ్యమంత్రిగా జగన్మో హన్ రెడ్డి ప్రజలను మోసం చేసి.. ఇప్పుడు మీరే నన్ను కాపాడాలని కోరడం విడ్డూరంగా ఉందన్నారు. పెత్తం దారులు, పేదవాళ్ల కు మధ్య పోటీ జరుగు తోందని... పేద వాడైన తనను రాష్ట్ర ప్రజలు కాపాడాలని జగన్ మరో మారు మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నా రన్నారు.



ప్రచారం చేస్తున్న మాజీ మంత్రి నారాయణ

నెల్లూరు నగర అభివృద్ధికి మరింత కృషి

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో భాగంగా... మాజీ మంత్రి, నెల్లూరు సిటీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ పొంగూరు నారాయణ ఆధ్వర్యంలో... నెల్లూరు నగరం 51,52 డివిజన్లలో నిర్వహించిన మినీ ర్యాలీ అదుర్స్ అనిపించింది. ముందుగా నారాయణకి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా డివిజన్‌లోని రంగనాయకులపేట రైల్వే గేట్ వద్ద నుంచి సాగిన మినీ ర్యాలీలో.. .నారాయణతోపాటు టీడీపీ జిల్లా అధ్యక్షుడు అబ్దుల్ అజీజ్, టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డిలతో కలిసి ప్రచార రథంపై ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ ర్యాలీకి....వేలాది మంది తెలుగు తమ్ముళ్లు, కార్యకర్తలు, స్వచ్ఛం ధంగా ప్రజలు తరలి రావడంతో... రంగనా యకులపేట ప్రాంతం పసుపు జెండాలతో నిండి పోయింది. ప్రచారంలో నారాయణకి అడుగడుగునా పూల వర్షం కురిపిస్తూ...భారీ గజమాలతో సత్కరించారు. జై టీడీపీ...జై నారాయణ...అంటూ నినాదాలు హోరెత్తించారు. నారాయణ సతీమణి రమాదేవి, కుమార్తెలు సింధూర పొంగూరు, షరణిలు మహిళా శక్తి టీంతో కలిసి ప్రచార రథానికి ముందు వెళుతూ...రానున్న ఎన్నికల్లో ప్రజా ప్రభుత్వానికి పట్టం కట్టాలని ప్రజల్ని కోరారు. వారికి స్థానిక మహిళలు హారతులు పట్టి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా నారాయణ ప్రచార రథంపై ప్రజలకు అభివాదం చేస్తూ ముందుకు సాగారు. రానున్న ఎన్నికల్లో ప్రజలందరూ సైకిల్ గుర్తుకి ఓటేసి... ఎమ్మెల్యేగా తనను, ఎంపిగా వేమిరెడ్డిలను అఖండ మెజారిటీతో గెలిపించాలని అభ్యర్థించారు. అనంతరం డాక్టర్ పొంగూరు నారాయణ మీడియాతో మాట్లాడారు. 51,52 డివిజన్ల ప్రజల ఆదరణ మరువలేనిదన్నారు. 2014 నుంచి 2019 వరకు టీడీపీ ప్రభుత్వంలో జరిగిన అభివృద్ధిని... 2019 నుంచి 2024 వరకు వైసీపీ ప్రభుత్వం చేసిన అభివృద్ధిని ప్రజలే వ్యత్యాసం వేసుకుంటున్నారన్నారు. ఎన్నికల ప్రచారంలో వాళ్లకి ఏవేవో హామీలు చెప్పి మభ్య పెట్టి...ఒక్క ఛాన్స్ ఒక్క ఛాన్స్ అని చెప్పి నమ్మిస్తే... వాటిని ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని...ఆ రోజులు పోయా యని...ప్రజలేమి అమాయకులు కాదని వైసీపీ నాయకులకు తనదైన శైలిలో చురకలంటించారు. జగన్మోహన్ రెడ్డి పరిపాలన జరిగితే.. రాష్ట్రంలో ఒక్కరికి కూడా ఉద్యోగాలు రావని వైసీపీ ప్రభుత్వంపై సెటైర్లు వేశారు. మే 13న జరిగే ఎన్నికల్లో తనను ఎమ్మెల్యేగా, వేమిరెడ్డిని ఎంపిగా భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.

సర్వేపల్లిలో తిరుగులేని మెజార్టీ

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు

సర్వేపల్లి నియోజకవర్గంలో తిరుగులేని మెజార్టీతో సాధిస్తానని మాజీ మంత్రి, టీడీపీ అభ్యర్థి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. బుధవారం మండల కేంద్రం తోటప ల్లిగూడూరు గ్రామంలో సోమిరెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లా డుతూ వైసీపీ పాలన లో కాకాణి గోవర్ధన్ రెడ్డి అవినీతి, అక్రమాలు, అరాచ కాలు, మైనింగ్ దోపిడీలతో సర్వేపల్లి నియోజక వర్గం సర్వనాశ నమై పోయిందని విమర్శిం చారు. ఈ నేపథ్యంలో టీడీపీతోనే సర్వేపల్లికి పూర్వ వైభవం వస్తుందని ప్రజలు భావిస్తున్నారని చంద్రమోహన్ రెడ్డి తెలిపారు. దాంతో ఈ ఎన్నికల్లో మంత్రి కాకాణిని గద్దె దించి తనను ఎమ్మెల్యేగా ఆశీర్వదించేందుకు సర్వేపల్లి నియోజకవర్గం ప్రజలు సిద్ధంగా ఉన్నారని చెప్పారు. ఎన్నికల ప్రచారం కోసం వచ్చిన సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డికి ప్రజలు అపూర్వ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా బ్యాండు మేళాలు, తప్పెట్లు, తీన్మార్ డ్రమ్ములు, బాణా సంచావేడుకలు నిర్వహించి సోమిరెడ్డి పట్ల తమ అభిమానాన్ని చాటుకొన్నారు. స్థానిక టీడీపీ నాయకులు మన్నెం జితేంద్ర గౌడ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి బొమ్మి సురేంద్ర, ఆనం వెంకటరమణారెడ్డి, టీడీపీ కార్యకర్తలు, నాయకులు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మాజీ మంత్రి సోమిరెడ్డి

నెల్లూరు అభివృద్ధికి కృషి

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

నెల్లూరు నగరాన్ని అభివృద్ధికి చిరునామాగా మారుస్తానని వైసిపి నెల్లూరు ఎంపి అభ్యర్థి విజయసాయిరెడ్డి అన్నారు. పార్టీ సిటీ ఎమ్మెల్యే అసెంబ్లీ అభ్యర్థి ఎండి ఖలీల్ అహ్మద్, ముఖ్య నేతలతో కలిసి 10వ వార్డులో బుధవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు..ఈ సందర్భంగా ఎంపి విజయసాయిరెడ్డి ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ...నెల్లూరు నగరంలో జరిగిన అభివృద్ధి అంతా తాను మంత్రిగా ఉండగా టీడీపీ హయాంలోనిదేనని అంటున్న టీడీపీ అభ్యర్థి పి.నారాయణ మాటలు కోటలు దాటుతు న్నాయన్నారు..మంత్రి నారాయణ హయాంలో అభివృద్ధి ఏమీ జరగలేదన్నారు.



ప్రచారం చేస్తున్న దృశ్యం

ఎన్నికల ప్రచారం

ప్రజాశక్తి-ఆత్మ కూరుఅర్బన్

ఆత్మకూరు మండలం, మహిమలూరు గ్రామ పంచాయతీ లోని కోటపాడు గ్రామంలోఆత్మకూరు ఎమ్మెల్యే అభ్యర్థి మేకపాటి విక్రం రెడ్డిని ఎంపి అభ్యర్థి విజయ సాయిరెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని కోటపాడు గ్రామంలో గడప తిరిగి ప్రచారం చేశారు. ఆత్మకూరు రూరల్ కన్వీనర్ చిట్టుమూరు జితేంద్ర నాగ్ రెడ్డి, మహిమలూరు సర్పంచ్ పి. చంద్రశేఖర్, ఎంపీటీసీ ఉద్దాల పెంచలరావు, కోటపాడు నాయకులు సుబ్బారెడ్డి, వీర రాఘవులరెడ్డి, బ్రహ్మా రెడ్డి, వెంకటేశ్వర్లు, మనోహర్, రవి స్థానిక వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మద్యం బాటిళ్లు పట్టివేత

ప్రజాశక్తి-నెల్లూరు

సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో నగదు, మద్యం అక్రమ రవాణాను అరికట్టేందుకు ఎస్పి కె.ఆరీఫ్ హఫీజ్ పటిష్టమైన చర్యలు తీసుకున్నారు. బుధవారం ఎస్పి ఆదేశాల మేరకు పోలీసులు వాహనాలను ముమ్మర్మంగా తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా జిల్లాలోకి ప్రవేశించే అన్ని మార్గాల్లో ఏర్పాటు చేసిన చెక్ పోస్టుల్లో పోలీసులు తనిఖీలు నిర్వహించారు. మనుబోలు చెక్‌పోస్టు ప్రాంతంలో ఎటువంటి రశీదులు లేకుండా అక్రమంగా తరలిస్తున్న 120 ఫ్యాన్లు, 24-కుక్కర్లు స్వాధీనం చేసుకున్నారు. వి.సత్రం పరిధిలో-19, ఇందుకూరుపేట -10, సైదాపురం-6 ఎన్‌ఈబి-195 మద్యం బాటిల్స్ లను సీజ్ చేశారు. ఎఎస్ పేట ప్రాంతంలో పేకాట స్థావరంపై పోలీసులు దాడులు చేసి నలు గురిని అరెస్టు చేసి వారి నుంచి రూ.3500లు నగదు స్వాధీనం చేసుకున్నారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్న నేపథ్యంలో ప్రజలు ఇతర ప్రాంతాలకు వెళ్ళేటప్పుడు రూ.50వేలకు మించినగదు, ఎక్కువ నగలు తీసుకెళ్లొద్దని, ఒకవేళ అవసరాల రీత్యా తీసుకెళ్తే సంబంధిత ఆధారాలు, ధ్రువీకరణ పత్రాలను అధికారులకు చూపించాలని పోలీసు అధికారులు పేర్కొన్నారు.



అగ్నిప్రమాదాల నివారణపై అవగాహన

ప్రజాశక్తి-నెల్లూరు

ఆయిల్ ఫైర్ అయిన సమయంలో ఆక్సిజన్ అందకుండా నివారించేందుకు డిసిపి పౌడర్‌ను వాడటం ద్వారా అగ్ని ప్రమాద తీవ్రతను తగ్గించి ప్రాణ,ఆస్తి నష్టం కలగకుండా నియంత్రించవచ్చని నగర అగ్నిమాపక అధికారి ఎస్ వేణుగోపాల్ రావు పేర్కొన్నారు. బుధవారం అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా నగరంలోని చౌదరి పెట్రోల్ బంకు వద్ద సిబ్బందికి అగ్నిప్రమాదాలు నియంత్రించడం ఎలా.., ప్రమాదం సంభవించిన సమయంలో తీవ్రతను తగ్గించడం ఎలా అన్న అంశాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా జిల్లా అగ్నిమాపక అధికారి వాకా శ్రీనివాసరెడ్డి ఆదేశాల మేరకు అగ్నిప్రమాదాలు సంభవించిన సమయంలో ప్రజలు భయాందోళనలకు గురికాకుండా , ప్రమాద తీవ్రతను తగ్గించేందుకు ఎటువంటి చర్యలు తీసుకోవాలన్నారు. భాగంగా పెట్రోల్ బంకులో పనిచేస్తున్న సిబ్బందికి మంటలను ఏ విధంగా అదుపు చేయాలి, ఫోమ్‌ను ఏ విధంగా వాడాలో శిక్షణ ఇచ్చారు.నగర అగ్నిమాపక కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

గోను శేఖర్ మృతి

సిపిఎం జిల్లా కమిటీ సంతాపం



గోను శేఖర్ భౌతికకాయం

ప్రజాశక్తి-నెల్లూరు

సిపిఎం సీనియర్ నాయకులు గోను శేఖర్(59) బుధవారం తెల్లవారు జామున అనారోగ్యంతో మృతి చెందారు. గత కొంత కాలంలో ఆయన చికిత్స తీసుకుంటున్నారు. విషయం తెలిసిన వెంటనే సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు మాదాల వెంకటేశ్వర్లు, ఎం. మోహన్‌రావు తదితరులు సుందరయ్య కాలనీలోని ఆయన నివాసానికి వెళ్లి నివాళి అర్పించారు. కుటుంబ సభ్యుల ను సానుభూతి తెలిపారు. ఆయన భార్య, ఇద్దరు కుమారులు గోను చైతన్య, గోను, గోను ఉదయ్‌లను పార్టీ నేతలు ఓదార్చారు. పడారుపల్లి శ్మశాన వాటిక లో సాయంత్రం అంత్యక్రియలు నిర్వహించారు. అనంతరం జరిగిన సంతాప సభలో మూలం రమేష్ మాట్లాడుతూ విద్యుత్ ఉద్యోగి రామ చంద్రయ్య ఉమ్మారెడ్డిగుంట ప్రాం తంలో సిపిఎం పార్టీ నిర్మాణంలో కీలక ^మైంగా వ్యవహరించారని, ఆయన కుమా రులైన గోను చలపతి, బిజెపి గుండాల చేతిలో హత్యకు గురయ్యారని, గోను శేఖర్ చివరి వరకు కమ్యూనిస్టుపార్టీలో ఉండి మృతి చెందారన్నారు. ఆయన కుమారుడు చైతన్య యువజన సంఘంలో నాయకత్వ బాధ్యతలు నిర్వహిస్తు న్నా ^న్నారు. గోను శేఖర్ కుటుంబం మొత్తం సిపిఎం కోసం పనిచేశా రన్నారు. ఆయన మృతి సిపిఎంకు తీరని లోటన్నారు. ఆ కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని తెలిపారు. అంతిమ యాత్రలో సిపిఎం జిల్లా కార్యవ ర్గవర్గ సభ్యులు గోగుల శ్రీనివాసులు, మూలి వెంగయ్య, కటారి అజయ్ కుమార్, సిపిఎం నెల్లూరు రూరల్ కార్యదర్శి బత్తల కృష్ణయ్య, నాయకులు నాయ కులు వీర్ల శ్రీనివాసులు, ఒంగోలు సుధీర్, కొండా ప్రసాద్, మాలకొండయ్య , ఐద్వా నాయకులు రెహానా బేగం, షాహీనా బేగం, వైసిపి నాయకులు మలిరెడ్డి శ్రీనివాసులురెడ్డి, కార్పొరేటర్ ఒరిస్సా శ్రీనివాసులురెడ్డి, అన్నపురెడ్డి శేఖర్, టిడిపి నాయకులు మేకల మధు, పి, సుధాకర్‌రెడ్డి , నన్నం శ్రీనివాసులు ప్రజా సంఘాల నేతలుపాల్గొన్నారు.



గోను శేఖర్ భౌతికకాయానికి నివాళి అర్పిస్తున్న సిపిఎం నాయకులు

అభివృద్ధిని విస్మరించిన ప్రభుత్వం



సిపిఐ నాయకులతో సమావేశమైన కందుకూరు నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి గౌస్ మొహిద్దీన్

ప్రజాశక్తి-కందుకూరు

రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం అభివృద్ధిని విస్మరించిందని కందుకూరు నియోజ కవర్గంలో కాంగ్రెస్ ఎంఎల్ఎగా అభ్యర్థిగా పోటీ చేస్తున్న గౌస్ మొహిద్దీన్ పేర్కొన్నారు. మంగళవారం ఆయన సిపిఐ మద్దతు కోరారు. కార్యాలయంలో ఆయన ఆ పార్టీ నాయకులను కలిశారు. ఈ సందర్భంగా గౌస్ మొహిద్దీన్ మాట్లాడుతూ రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం అభివృద్ధిని విస్మరించిం దన్నారు. రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇవ్వకుండా ప్రభుత్వ ఆస్తులన్నీ ప్రయివేటుపరం చేస్తున్న నరేంద్ర మోడీకి బుద్ధి చెప్పే విధంగా 2024 ఎన్నికలు ఉండ ^బోతున్నాయన్నారు. 2014 ఎన్నికల్లో గెలిచిన చంద్రబాబు రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇవ్వలేదని బిజెపిని ప్రశ్నించిన టిడిపి ప్రభుత్వం 2024లో వారితో పొత్తు పెట్టుకుని ముందుకు పోవటం సిగ్గుచేట న్నారు. రాష్ట్ర ప్రజలు అన్ని గమనిస్తున్నార న్నారు. సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి పి సురేష్ బాబు మాట్లాడుతూ గత ప్రభుత్వాలు అనేక హామీలు ఇచ్చి ఉద్యోగ ,కార్మిక రైతు పేద ప్రజలను నట్టేట ముంచాయన్నారు. ప్రజ లందరూ రాబోయే ఎన్నికల్లో వారికి బుద్ధి చెప్పే విధంగా కూటమికి ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ నాయకులు నరేష్, సిపిఐ నాయకులు వై ఆనందమోహన్, బి బాల బ్రహ్మాచారి ఉన్నారు.

సిపిఎం నేతలతో భేటీ

కందుకూరు నియోజకవర్గంలో కాంగ్రెస్ ఎంఎల్ఎ అభ్యర్థిగా పోటీ చేస్తున్న గౌస్ మొహిద్దీన్ బుధవారం సుందరయ్య భవన్‌లో సిపిఎం నాయకులతో భేటీ అయ్యారు. ఆయన సిపిఎం మద్దతు కోరారు. గౌస్ మొహిద్దీన్ మాట్లాడుతూ రాష్ట్రంలో అభివృద్ధిని పక్కన పెట్టి సంక్షేమం పేరుతో ప్రజలను పక్కదారి పట్టిస్తున్న వైసిపి ప్రభుత్వానికి, రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇవ్వకుండా ప్రభుత్వ ఆస్తులన్నీ ప్రయివేటు పరం చేస్తున్న నరేంద్ర మోడీకి బుద్ధిచెప్పే ప్రజలు తీర్పు ఇవ్వాలన్నారు. సిపిఎం నాయకులు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి ఇండియా ఫోరం అభ్యర్థులను గెలిపించుకోవాలన్నారు. గత ప్రభుత్వాలు అనేక హామీలు ఇచ్చి ఉద్యోగ ,కార్మిక రైతు పేద ప్రజలను నట్టేట ముంచాయన్నారు. ప్రజలందరూ రాబోయే ఎన్నికల్లో వారికి ప్రజలు బుద్ధి చెప్పాలన్నారు. కాంగ్రెస్ పట్టణ నాయకులు నరేష్‌సిపిఎం నాయకులు ఎస్‌డి గౌస్ జి వెంకటేశ్వర్లు, డి రామ్మూర్తి, టి వెంకట్రావు, ఎస్ పవన్ కుమార్ సిపిఎం పార్టీ నాయకులు పాల్గొన్నారు.సయ్యద్ గౌస్ మొహిద్దీన్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి తోపాటు సిహెచ్ నరేష్ కందుకూరు మండల కాంగ్రెస్ నాయకులు ఎస్కే గౌస్ బాషా కాంగ్రెస్ పార్టీ జిల్లా సేవాదళ్ నాయకులు ఉన్నారు.



సిపిఎం నాయకులతో సమావేశమైన గౌస్ మొహిద్దీన్

పత్తిపంటకు ఎండు తెగులు..

ఆందోళనలో రైతులు

ప్రజాశక్తి-గుడ్లూరు

మండలంలో రాళ్లపాడు రిజర్వాయర్ ఆయకట్టు పరిధిలో పన్నెండు వందల ఎకరాల్లో సాగు చేస్తున్న పత్తి పంటకు ఎండు తెగులు సోకింది. దీంతో కాపు దశలో ఉన్న పత్తిచెట్లు ఎండిపోతున్నాయని రైతులు వాపోతున్నారు. తెగుళ్ల నివారణకు ఎన్ని మందులు పిచికారి చేసినా ఉపయోగం లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. మండలంలోని చెంచిరెడ్డిపాలెం, బసిరెడ్డి పాలెం ,దారకానిపాడు, రాళ్లపాడు ,పూరేటిపల్లి ,గొల్లపాలెం, కొత్తపేట, గుడ్లూరు తదితర గ్రామాల్లో పత్తిసాగులో ఉంది. ఎండు తెగులు కారణంగా దిగుబడులు గణనీయంగా తగ్గిపోతాయని, ఎండు తెగులు నివారణకు వ్యవసాయ అధికారులు తక్షణం పరిశీలించి సూచనలు చేయాలని రైతులు కోరారు. ఈ నేపథ్యంలో వ్యవసాయ శాస్త్రవేత్తలు డాక్టర్ ప్రసాద్ బాబు వ్యవసాయ అధికారి బి రవికుమార్ మండలంలోని చెంచిరెడ్డిపాలెం, రాళ్లపాడు గ్రామాలకు వెళ్లి తెగుళ్లు సోకిన పత్తి పంటలను బుధవారం పరిశీలించారు. ఫ్యూజేర్యం అనే ఎండు తెగులుకు సంబంధించిన శిలీంద్రం భూమి లోపల నుంచి మొక్కల్లోకి ప్రవేశించి కణజాలాన్ని దెబ్బ తీస్తున్నట్లు గుర్తించారు. మొక్కలకి పోషకాలు అందన యకుండా అడ్డుకోవడంతో పచ్చి మొక్కలు ఎండిపో తున్నట్లు వ్యవసాయ శాస్త్రవేత్తలు గుర్తించి రైతులకు సలహాలు అందజేశారు కాపర్ ఆక్సీ క్లోరైడ్ మందుని లీటరు నీటిలో మూడు గ్రాములు కలిపి చేయాలని రైతులకి తెలిపారు.



19న పెన్షనర్ల సమావేశం

ప్రజాశక్తి-నెల్లూరు

స్థానిక భక్తవత్సలనగర్ ప్రాంతంలోని పెన్షనర్స్ సంక్షేమ భవనంలో ఈ నెల 19వ తేదిన సాయంత్రం 4 గంటలకు ప్రభుత్వ పెన్షనర్ల సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు పెన్షనర్ల అసోసియేషన్ జిల్లా సంఘం అధ్యక్ష, కార్యదర్శులు ఎస్.ఎం.బాషా, ఎన్‌పివిఎన్ మూర్తిలు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. సర్వసభ్య సమావేశం అనంతరం ఎసిఎస్ఆర్ మెడికల్ కళాశాల అసోసియేట్ ప్రొఫెసర్ ఎస్‌కె ఖాలేషా సాహెబ్ పాల్గొని వృద్దాప్యంలో ఎదురైయ్యే అనారోగ్య సమస్యలపై అవగాహన కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. అదే విధంగా సుశీల నేత్రాలయ వైద్య బృందం సహకారంతో ఉచిత నేత్ర వైద్యశిబిరం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి పెన్షనర్లు, వారి కుటుంబ సభ్యులు అధిక సంఖ్యలో హాజరై వైద్యుల సలహాలు , సూచనలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

ఎన్నికల్లో విజయానికి ప్రణాళికలు

ప్రజాశక్తి - లింగసముద్రం

కందుకూరు నియోజకవర్గ టిడిపి కూటమి అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావును, నెల్లూరు పార్లమెంట్ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిని గెలిపించేందుకు కృషి చేస్తామని జనసేన ఐటీ విభాగం కోఆర్డినేటర్ బింకం నరేంద్ర అన్నారు.బుధవారం ఆయనా స్థానిక టిడిపి కార్యాలయంలో జనసైనికులతో కలిసి టిడిపి ముఖ్య నాయకులు జి. సుధాకర్, వంకాయలపాటి మాల్యాద్రిలతో సమావేశమయ్యారు. ఎన్నికల్లో అనుసరించాల్సిన విధివిధానాలపై ప్రణాళికలు రచించారు. జనసైనికులు అందరూ కలిసికట్టుగా పనిచేసే ఉమ్మడి అభ్యర్థి గెలుపు కోసం పనిచేయాలని నిర్ణయించారు. జనసైనికులు పాల్గొన్నారు.